

సూర్య దినపత్రిక

సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం । 26 । అక్టోబర్ । 2024 । పేజీలు : 20


## పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2 లో



## మహిళలను కోటీశ్వరులను చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

మహిళా సంఘాలకు ప్రభుత్వం అండగా నిలబడుతుంది

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

పార్టీలకు అతీతంగా జిల్లాను అభివృద్ధి చేసుకుందాం

మంత్రి ధనసరి సీతక్క

గోవిందరావుపేట, అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య) : మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలను మంజూరు చేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం చల్వాయి ఆదర్శ మిగతా 2లో..

## అనునిత్యం ప్రజలకు

# అందుబాటులో ఉంటా

హైదరాబాద్ లో ఉన్న సమయంలో పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటారు

అత్యవసరమైన వారు హైదరాబాద్ లో తనను ఏ సమయంలోనైనా కలవవచ్చు

అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

ప్రజల నుండి వినతులను స్వీకరించిన మంత్రి

ప్రజల సమస్యలు పరిష్కారించాలని అధికారులకు అదేశాలు

వరంగల్ ప్రతినిధి అక్టోబర్25 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజల కు ఏ సమస్య ఏదురైన తనను స్వయంగా కలువచ్చునని ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.శుక్రవారం వరంగల్ లోని ఓసిటీ క్యాంపు కార్యాలయంలో అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ప్రజల కోసం వారి సమస్యలను పరిష్కారించాడానికి దాదాపు నాలుగు మిగతా 2లో..



## అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దు

ప్రోటోకాల్ పాటించకుండా తనను మనోవేదనకు గురిచేస్తున్నారు

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



5 లో

## రెండు ఇసుక లారీలు ఢీ

ఒకరికి తీవ్ర గాయాలు



2 లో

## తగ్గిన పత్తి ధరలు

# భగ్గుమన్న రైతులు

2 లో





## అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా

మొదటి పేజీ తరువాయి..

గంటల పాటు ప్రజల మధ్య లో ఉండి వారి నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. అనంతరం మంత్రి సురేఖ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ ప్రజలు ఏవరు ఇబ్బంది పడకూడదని వారి సమస్యలను సకాలంలో అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు. క్యాంప్ కార్యాలయం లో కొన్ని వినతులను సంబంధిత అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సే పరమావధిగా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటానని మంత్రి సురేఖ పునరుద్ఘాటించారు.తాను హైదరాబాద్ లో ఉన్న సమయంలో పార్టీ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి తెలిపారు. అత్యవసరమైన వారు హైదరాబాద్ లో తనను ఏ సమయంలోనైనా కలవవచ్చని మంత్రి సురేఖ ప్రజలకు సూచించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలోనూ, సెక్రటేరియట్ కార్యాలయంలోనూ తాను,తన సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటారని మంత్రి సురేఖ ప్రజలకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తను మంత్రిగా బాధ్యతలు చేపట్టాక తన కాన్వాయ్ కి పైలట్ గా వ్యవహరించిన ఓ మహిళా ఎఎస్ఐ పదవీ విరమణ చేస్తుండటంతో మంత్రి సురేఖ మట్వాడ పోలీస్ సిబ్బందితో కలిసి ఆమెను ఘనంగా సత్కరించారు.

## పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ క్రైమ్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్: ప్రజల భద్రత కు నిరంతరం పని చేస్తున్న పోలీసులు ప్రజల శ్రేయోభిలాషులని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. ఓపెన్ హౌస్ విక్షించేందుకు నగరంలోని పలు విద్యా సంస్థల నుండి వచ్చిన విద్యార్థులకు పోలీసులు నిర్వహిస్తున్న విధులు, వారు వినియోగించే వివిధ రకాల ఆయుధాలు, వాటి పనితీరు, అలాగే బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది చిన్నారులకు వివరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చిన్నారులకు పోలీస్ తుపాకుల పనితీరు ను వివరించారు. ఓపెన్ హౌస్ కు తరలి వచ్చిన కాలేజీ యువత ప్రధానంగా పోలీస్ జాగిలాలతో అధిక సమయం గడపడం కొస మెరుపుగా నిలిచింది. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తమ కుటుంబ క్షేమం కన్నా సమాజ క్షేమం కోసం నిరంతరం శ్రమించేది పోలీసులు మాత్రమేనని, పోలీసులను మీ స్నేహితులుగా భావించాలని, ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమర వీరులను మరువద్దని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం డీసీపీ సలీమా, రవీందర్, అదనపు డీసీపీ సురేష్ కుమార్, ఏసీపీ లు అనంతయ్య, సురేంద్ర,దేవేందర్ రెడ్డి, ఆర్.ఐ లు స్పర్జన్ రాజ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీధర్,, సతీష్, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, సతీష్ తో పాటు ఆర్. ఎస్.ఐ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, (సిఎస్ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్ల తొ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి మంత్రి దనసరి సీతక్క ప్రారంభించారు. అనంతరం చల్వాయి లోని ట్రైనింగ్ సెంటర్లో ఎస్ హెచ్ జి మహిళలకు ఉష ఇంటర్నేషనల్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో కుట్టు మిషన్ 25 రోజుల శిక్షణ, ఉత్పత్తి కేంద్రంను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా టీచర్ల యొక్క సమస్యలు పెండింగ్లో ఉంటే సీఎం ప్రత్యేక దృష్టి పెట్టి ప్రమోషన్ ఇచ్చి, ట్రాన్స్ఫర్స్ చేయడం జరిగిందని అన్నారు. 60 రోజులలో నోటిఫికేషన్ ఇచ్చి దాదాపుగా 11,000 మందికి టీచరు ఉద్యోగాలు ఇచ్చినటువంటి ఘనత ఈనాటి ప్రభుత్వానిదే అన్నారు. ప్రధాని మన్మోహన్ సింగ్ ఆలోచనతో మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. ఆధునికమైనటువంటి విద్య, కంప్యూటర్ విద్య అందాలానే ఉద్దేశంతో పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీలను ములుగు జిల్లా పిలువడం జారుతుందని అన్నారు. ములుగు అంటే వెనుకబడ్డ జిల్లా అని మనం చెప్పుకుంటున్నాము. కచ్చితంగా జిల్లాను ప్రగతిపథంలో ముందుకు తీసుకురావాలని అన్నారు. మానసిక ఉత్సాహం, ఉల్లాసం ధైర్యం, గౌరవించే మనస్తత్వం కూడా నేర్చుకోవాలని అన్నారు. పేదల పట్ల ప్రేమ కరుణ ఉండాలనీ ఆన్నారు. ప్రతి గ్రూపుకు రెండు లక్షల నుంచి 20 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం జరుగుతుందనీ ఆన్నారు. ప్రభుత్వం






వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహిళలు బాగుంటేనే గ్రామాలు సమాజం బాగుంటుందని అభిప్రాయపడ్డారు. పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులకు హితవు పలికారు. ప్రతి విద్యార్థి ఈ సంవత్సరం మెరిట్ మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అంకితభావం, కష్టపడే మనస్తత్వం ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. జీవితంలో ఎవరిపై ఆధారపడకుండా స్వశక్తితో జీవించాలని, అయితే ఏ రంగంలోనైనా పోటీ సాధారణమని, ప్రత్యేకించి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా వ్యాపార రంగంలో స్థిరపడాలనుకుని శిక్షణ పొందిన మహిళ అభ్యర్థులు అంకితభావంతో, కష్టపడి పని చేస్తే తప్పనిసరిగా రాణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఉషా కంపనీ డిప్యూటీ మేనేజర్ రాజ్ కుమార్, ఏపీడి, తహసిల్దార్, ఎంపీడీవో, ఏటీఎంలో, వివో లు, సిఏలు, మహిళా సంఘ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన పత్తి ధరలు భగ్గుమన్న రైతులు



కాశిబుగ్గ 25 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): అకాల వర్షాలతో దిగుబడి రాకపోయినా,నకిలీ విత్తనాలతో రైతులు మోసపోయిన అయినా పంటను పండించి చివరికి మార్కెట్ లోకి తీసుకువస్తే ప్రభుత్వం సరైన మద్దతు ధర కల్పించకపోవడం పట్ల రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్ లో గురువారం రోజున క్వింటా పత్తి ధర రూ.7000 పలికింది శుక్రవారం రూ.6900 రూపాయలు తగ్గడంతో రైతులు, రైతు సంఘాలు ఆందోళన చేశారు.దీనితో మూడున్నర గంటల ఆలస్యంగా పత్తి కొనుగోలు ప్రారంభమైంది. ఉదయం 8 గంటలకు ప్రారంభం కావలసిన కొనుగోలు 11:30 గంటలు దాటింది.ఈ నేపథ్యంలో వెంటనే స్పందించిన మార్కెట్ కార్యదర్శి నిర్మల కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఏనుమాముల సిఐ సహకారంతో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో పాటు రైతు సంఘాల నాయకులతో కార్యదర్శి నిర్మల చర్చలు జరిపి పరిస్థితులను చక్కదిద్దారు సుమారు మూడున్నర గంటల తర్వాత జెండా పాటలు ప్రారంభించారు. అయితే ప్రభుత్వం మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని రైతులు, రైతు సంఘాలు కోరుకుంటున్నారు.




## రెండు ఇసుక లారీలు ఢీ

### ఒకరికి తీవ్ర గాయాలు



వాజేడు సెప్టెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండలంలోని 163 వ జాతీయ రహదారి చీకుపల్లి బ్రిడ్జి వద్ద ఎదురెదురుగా రెండు ఇసుక లారీలు ఢీకొన్నాయి. ఈ రెండు లారీలలో ఒక లారీ పూర్తిగా నుజ్జునుజ్జు కాగా మరోలారి పాక్షికంగా దెబ్బతింది. వెంటనే స్పందించిన వాజేడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెరుగైన వైద్యం నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## విక్టరీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



రాయపర్తి అక్టోబర్ 25(మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు యాకయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న విక్టరీ యూత్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు వారి వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు యాకయ్య పారిశుద్ధ కార్మికునుగా గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేశారు యాకయ్య కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షుడు గిరుక సురేష్ ఉపాధ్యక్షుడు పిండి పోలు బిక్షపతి మొర్రి రాజేందర్ గాదే అశోక్ కార్యదర్శులు గుండ్లపల్లి అశోక్ గాదే రాజు సుమన్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన



జఫర్ గడ్, అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: నేడు మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఆయిల్ పామ్ పంట పంట సాగు దాని వల్ల వచ్చే లాభాలు సంబధిత విషయాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి ఏ కరుణాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు హాజరై ఆయిల్ ఫామ్ సాగు విధానాలు, సాగు చేయడం వల్ల వచ్చే రైతులకు లాభాలు తెలుసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన వన అధికారి మండల ఉద్యాన అధికారి ఆయిల్ ఫెడ్ ఆఫీసర్ మండలం లో వున్న వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

**నియోజకవర్గాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తిరగనివ్వం**

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి**

జఫర్ గడ్, అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, వాళ్ళ డిమాండ్లను తీర్చాలని కోరుతూ తాసిల్దార్ శంకరయ్యకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులతో చలగాటం ఆడుతోందని అన్నారు విద్యా రంగ సమస్యలు పరిష్కారం చూపకుండా కాలయాపన చేస్తుంది అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లో ఉన్న గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారం చూపకుండా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే లను నియోజక వర్గ ఇంచర్జిలను నియోజకవర్గాల్లో తిరగనియ్యమని వారు హెచ్చరించారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, అభి, సాంబరాజు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ క్రాఫ్ సర్వేను పరిశీలించిన జెడిఏ అనురాధ

చెన్నారావుపేట అక్టోబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): డిజిటల్ క్రాఫ్ సర్వేను జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అనురాధ పరిశీలించారు. శుక్రవారం మండలంలోని పాపయ్యపేట గ్రామ శివారులో మండల వ్యవసాయ అధికారులు చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాఫ్ సర్వేను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న, పత్తి, వరి, మిర్చి పంటలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె పంటల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అదేవిధంగా పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. డిజిటల్ క్రాఫ్ సర్వేను గ్రామాలలో వ్యవసాయ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి, ఏఈవోలు తిరుపతి, కళ్యాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో చేతిపంపుల మరమ్మతుల పై దృష్టి కేంద్రీకరించాలి

**వరంగల్ డివిజన్ మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణారెడ్డి**





చెన్నారావుపేట అక్టోబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో చేతిపంపుల మరమ్మతుల పై దృష్టి కేంద్రీకరించాలని వరంగల్ డివిజన్ మిషన్ భగీరథ ఈఈ వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలోని సమావేశ మందిరంలో గ్రామాలలోని మంచినీటి సహాయకులకు నిర్వహిస్తున్న మూడవరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చేతిపంపులు మరమ్మతులకు గురైతే వెంటనే వాటిని మరమ్మత్తులు చేయించాలన్నారు. అలాగే ప్రతిరోజు గ్రామాలలోని ప్రజలకు నల్లాల ద్వారా స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీటిని క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ఎక్కడైనా పైప్ లైన్ లీకేజీలకు గురైతే వెంటనే వాటిని మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. అనంతరం మంచినీటి సహాయకులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ నర్సంపేట డివిజన్ ఇంట్రా డిఈఈ దేవేందర్ రెడ్డి, చెన్నారావుపేట మిషన్ భగీరథ ఇంట్రా ఏఈ రణధీర్, గ్రిడ్ ఏఈ వంశీ, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, పలు గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం చేతులమీదుగా మాస్టర్స్ పట్టా అందుకున్న సంతోష్

**తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తెచ్చిన సంతోష్**

ఖానాపూరం అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన రాగం ఐలేయ్య రామతార దంపతులకు ముగ్గురు కుమారులు అందులో పెద్ద కుమారుడు సందీప్ రెండవ కుమారుడు శ్రావణ్, మూడవ కుమారుడు సంతోష్, సంతోష్ అమ్మానాన్నలు





కష్టపడి చదించినందుకు వారికి మరియు గ్రామానికి మంచి పేరు తీసుకువంచిన సంతోష్, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేసారు. అలాగే యూరప్లోని లాత్వియా దేశంలో వ్యవసాయ ఆర్థిక విభాగంలో (ఆర్గానిక్ అండ్ రీజినల్ ఎకనామిక్స్) లో పిఏచ్డి (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ) అడ్మిషన్ వచ్చిన విషయం తెలుసుకున్న తెలంగాణ మాజీ సీఎం ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేతుల మీదుగా నా 'మాస్టర్స్ డిప్లమా' స్వీకరించడం జరిగింది. కెసిఆర్ ఎర్రవల్లి వ్యవసాయం



క్షేత్రంలో వారికి ఎంతో ఇష్టమైన గ్రామీణ వ్యవసాయ ఆర్థిక విభాగం పిఏచ్డి చేస్తున్న విషయాన్ని తెలుపగా ఆత్మీయంగా అభినందించి, ఆశీర్వదించిన మాజీ సీఎం కెసిఆర్ సార్ ను కలవడం చాలా సంతోషంగా ఉంది అని సంతోష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి,మరియు పురుషోత్తం యాదవ్ తదితరులు పాల్గొన్నారు



## పశుగణన గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:పశుగణన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆవిష్కరించారు .శుక్రవారం క్యాంపు కార్యాలయం లో పశుగణన గోడ పత్రికను ఆవిష్కరించి 21వ అఖిల భారత పశు, ఇతర జంతువుల గణన కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అఖిల భారత పశుగణన ముఖ్య ఉద్దేశ్యం మేత, పాలు, పాల ఉత్పత్తుల నాణ్యతతో పాటు స్వయం ఉపాధి కోసం పాల ఉత్పత్తి సంఘాలను ప్రోత్సహించడం, పశువుల అభివృద్ధికి ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార సేకరణదారులు ప్రతి ఇంటికి వెళ్లి పశువుల సమగ్ర సమాచారం సేకరిస్తారని అన్నారు. ఈ గణన ప్రక్రియలో గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, బాతులు, కోళ్లు, వీధి కుక్కలు మొదలగు వాటి సంఖ్య సేకరిస్తారని అన్నారు. జిల్లాలో గణన సేకరణలో 56 మంది సిబ్బంది, 11 మంది సూపర్ వైజర్లు, ఒక నోడల్ అధికారి పాల్గొననున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కుమారస్వామి, సహాయ సంచాలకులు డా గోపాలకృష్ణ మూర్తి, వెంకన్న, పశు వైద్యులు డా ప్రశాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా యాదగిరి



చెన్నారావుపేట అక్టోబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా చెన్నారావుపేట గ్రామానికి చెందిన నర్మెట్ట యాదగిరిని నియమిస్తున్నట్లు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ నా పై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటిల నాయకులకు అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బిజెపి

### సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు

### ఘనంగా ఉప్పరపల్లి గ్రామంలో సిపిఎం మహాసభలు




చెన్నారావుపేట అక్టోబర్ 25 (సూర్య మేజర్ న్యూస్): భారత దేశంలో మూడోవ సారి బిజెపి పార్టీ అధికారంలోకి రావడంతో మతాల మధ్య చిచ్చు పెట్టడం వల్ల మతోన్మాదం పెరిగి దేశం అంతా అల్లకల్లోలం అవుతుందని సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈసంపల్లి బాబు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ మహాసభ పరికి మధుకర్, ఏనుగుతల నరేష్, అధ్యక్షతన ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మంతుర్తి ఐలయ్య జెండా ఆవిష్కరించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఈసంపల్లి బాబు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనువాదుల సిద్ధాంతము ప్రకారము మతాల మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ ఈ రెండు కవల పిల్లలు అని, ఆర్ఎస్ఎస్ ఆదేశాల మేరకు మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏం తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. హిందువుల పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువుల పై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడిందని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. రాబోయే కాలంలో బిజెపి కి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను మరింతగా తీసుకుని ప్రజల్లోకి వెళ్ళాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య సమ్మయ్య, మండల కార్యదర్శి నమిండ్ల స్వామి, మాదాసి యాకూబ్, మండల కమిటీ సభ్యులు మొగులోజు శారద, సభ్యులు చింతకింది వెంకన్న, కుక్కల రాజు, ఎండి. యాకూబ్, మంకాల సాంబయ్య, గుళ్ళపల్లి బాబు, కుక్కల సతీష్, పార్టీ సానుభూతిపరులు గురు రవికుమార్, పప్పు శ్రీపాల్, ఉడుగుల మొగిలి, మడ్డి నరసయ్య, గుల్లపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్టుల వితరణ



గణపురం అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 135 మంది విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో టై, బెల్టులను శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి మాట్లాడుతూ 'విద్యార్థులు చదువులో రాణించి బంగారు భవిష్యత్తును ఏర్పరుచు కోవాలని' విద్యార్థులకు సూచించారు. శుక్రవారం తెలంగాణ ఆల్ పెన్షనర్ అండ్ రిటైర్డ్ పర్సన్ జిల్లా అసోసియేషన్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు బరిగెల సుదర్శన్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలోని 135 మంది విద్యార్థులకు టై, బెలట్స్ వితరణ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య విద్యార్థులకు టై, బెలట్స్ అందజేసి మాట్లాడారు. తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా బాధ్యులకు సామాజిక సేవతో పాటు,విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం అభినందనీయని అన్నారు. అనంతరం ఇటీవల ఎంఈవోగా బాధ్యతలు చేపట్టిన ఉప్పలయ్యకు అసోసియేషన్ బాధ్యులు, ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపి విడిదినేని అశోక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. చోటేమియా, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దేసు సతీష్ కుమార్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పుప్పాల రామారావు, ఉపాధ్యాయులు కుమారస్వామి,దేవేంద్ర, జలేందర్, శ్రీధర్, చంద్రమౌళి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ సిబ్బంది బైక్ ర్యాలీ

గోవిందరావుపేట, ఫిబ్రవరి 25 (మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ స్పెషల్ పోలీస్ ఐదవ బెటాలియన్ లోని పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బెటాలియన్ కమాండెంట్ టి. అలెక్స్ నేతృత్వంలో బెటాలియన్ సిబ్బంది చల్వాయి బెటాలియన్ హెడ్ క్వార్టర్స్ నుండి పసర వరకు





బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ బెటాలియన్ సిబ్బంది బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ ఎన్ పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్ అనిల్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కార్తీక్, సాల్మన్ రాజ్, శ్రీనివాసులు, అన్నయ్య, రాంప్రసాద్, ఇతర బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



### అఖిలభారత యాదవ సంఘం మహాసభ

# నూతన గ్రామ కమిటీ ఎన్నిక

కాటారం, అక్టోబర్ 25, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని రేగుల గూడెం గ్రామంలో శుక్రవారం అఖిలభారత యాదవ సంఘం మహాసభ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎల్లవేనా రవి యాదవ్, గౌరవ అధ్యక్షులుగా గడ్డం కొమరయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా కాటవేనా శివ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎల్లవేనా మహేష్ యాదవ్, కార్యదర్శిగా మొగిలి శ్రీధర్ యాదవ్, కోశాధికారిగా మొగిలి సంపద యాదవ్, కార్యవర్గ సభ్యులుగా మల్లయ్య యాదవ్, పర్వతాలు యాదవ్, ప్రకాష్ యాదవ్, రాజయ్య యాదవ్ నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోయిని రాజన్న యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రయ్య యాదవ్, మండల అధ్యక్షులు కొడారి చిన్న మల్లయ్య యాదవ్, యువజన నాయకులు మొగలి రాజకుమారి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో యాదవులు అంతా ఐక్యతంగా ఉండి రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఎన్నికైన కమిటీ సభ్యులను గ్రామస్తులు ,కుల బాంధవులు అభినందించారు.



## అత్యంత ఖచ్చితత్వంతో పశుగణన చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పశు గణన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్25 మేజర్ న్యూస్(సూర్య): జిల్లాలో అత్యంత ఖచ్చితత్వంతో పశు గణాంకాల నమోదు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశు గణన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ పలువురి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నేటి నుంచి నాలుగు నెలల పాటు (28 ఫిబ్రవరి 2015 వరకు) 21వ జాతీయ పశు గణన ప్రక్రియ చేపట్టడం జరుగుతున్నదని,ఇందుకోసం జిల్లాలో 58 మంది పశుగణనకర్తలు,24 మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు.జిల్లాలోని13 మండలాలు161 రెవెన్యూ గ్రామాల్లో,70 మునిసిపల్ వార్డు/ పట్టణ ప్రాంతాల్లో పశు గణన జరుగుతుందన్నారు.జిల్లాలోని 1,24,603 మంది రూరల్, 1,17,982 మంది కార్పొరేషన్, 17,936 మంది మునిసిపాలిటీ లలోని కుటుంబాలను సర్వేచేసి గేదెలు,ఆవులు,కోళ్లు,గొర్రెలు, మేకలు ఇలా 16 రకాల పశువులు,జీవాల సంఖ్యను లెక్కించి యాప్లో నమోదు చేయనున్నట్లు వివరించారు. పశు గణన ఆధారంగా నిధులతో పాటు వ్యాధినిరోధక టీకాలు,నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని ఈ నేపథ్యంలో ప్రజలు,రైతులు గణనకర్తలకు సహకరిస్తూ కచ్చితమైన వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ బాలకృష్ణ,జిల్లా నోడల్ అధికారి బాలాజీ,పశు వైద్యాధికారులు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దు



బచ్చన్నపేట మేజర్ అక్టోబర్ 25 , మేజర్ న్యూస్ సూర్య : అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా ప్రజలను తనను మనోవేదనకు గురి చేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కొరకు మండల కేంద్రంలోని రైతు వేదికలో చెక్కును పంపిణీ చేయడానికి రావాలని అధికారులు తెలిపినప్పటికీ తీరా పంపిణీ చేసే సమయంలో నేను వస్తున్నాను అంటే ప్రోగ్రాం రద్దు చేయడం జరిగిందన్నారు. దీంతో తన మనోభావం దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు చెక్కుల పంపిణీ కొరకు వివిధ గ్రామాల నుండి మహిళలు వచ్చి వేచి చూసి ఇబ్బందులు పడ్డారన్నారు. తిరిగి మంత్రి గారి తో చెక్కులు ఇప్పించడం జరుగుతుందని తెలిపారని మంత్రిగారు వస్తే బచ్చన్నపేట చెరువు గురించి వారి దృష్టికి తీసుకెళ్తామన్నారు. అలా కాకుండా ఇంకెవరు తోటో ప్రోటోకాల్ పాటించకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడానికి వీలులేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. దీంతో తహీశీల్దార్ మహిపాల్ రెడ్డి తహిశీల్దార్ కార్యాలయం ఎదుటకు వచ్చి ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ రకంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగుతుందని దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రోటోకాల్ పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఇర్రి రమణారెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు దూడల కనకయ్య, నాయకులు వేముల విద్య సాగర్ మాజీ సర్పంచులు వడ్డేపల్లి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శారీరక, మానసిక ఉల్లాసానికి

# క్రీడలు దోహద పడతాయి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ ప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జె.ఎన్.ఎస్. స్టేడియంలో అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు, క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. స్పోరట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించవచ్చు అని తెలిపారు. జిల్లాలోని పాఠశాలలో, కళాశాలలో క్రీడల్లో రాణించడం వల్ల లాభాలపై బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, అలాగే స్నేహపూర్వక వాతావరణం క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. పోటీల ఆర్గనైజింగ్ సెక్రెటరీ , డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ వరకు ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 19 జూనియర్ కళాశాలల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని అందులో రేపు నిర్వహించబోయే క్రీడాంశాలు 1. కోకో, 2.టైక్వాండో,3.బాక్సింగ్, 4.చెస్, 5.జిమ్నాస్టిక్స్, 6.హాకీ, 7.వెయిట్ లిఫ్టింగ్, 8.ఆర్చరీ, 9.ఫెన్సింగ్ 10.అథ్లెటిక్స్ మొదలగు క్రీడలు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం నందు నిర్వహించ బడునని ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, లేటెస్ట్



బోనఫైడ్, ఎస్.ఎస్.సి మెమో జిరాక్స్ ల పై తప్పనిసరిగా కాలేజ్ ప్రిన్సిపల్ సంతకం చేయించుకొని ఉదయం 8 గంటలకు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు హాజరుకావాలని సూచించారు. జూడో క్రీడాంశము ఓ సిటీ స్టేడియం నందు నిర్వహించబడును కావున క్రీడాకారులు రేపు ఉదయం ఉదయం 8 గంటలకు ఓ సిటీ స్టేడియం నందు లింగమూర్తి జూడో కోచ్ ను సంప్రదించగలరని సూచించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి జూనియర్ కళాశాల క్రీడా పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదగా బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ డి ఐ ఈ ఓ గోపాల్ రావు డాక్టర్ శ్రీధర్, వెంకట్ రెడ్డి, దస్రు నాయక్, బరపాటి గోపి, సతీష్, ప్రభాకర్ రెడ్డి, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సేవల్లో ఆశా వర్కర్లది కీలక పాత్ర

### 'వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని కోవిడ్ సమయంలో ఏఎన్ఎంలు, ఆశాలు అందించిన సేవలు మరువలేనివని వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐఎంఏ హాల్ వరంగల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలకు రిజిస్టర్లను పంపిణీ చేశారు. ఏఎన్ఎంలు, ఆశాల పని ఒత్తిడిని ప్రభుత్వం గుర్తించిందని ప్రజా ఆరోగ్యం కోసం పనిచేసే వారికి తాము ఎప్పుడు అండగా ఉంటామని ఇంకా బాధ్యతతో సమిష్టిగా పని చేస్తూ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఒక కుటుంబ సంక్షేమ కేంద్ర పరిధిలో 99 మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తున్నారని పని భారం ఉన్నప్పటికీ అన్నివేళలా ప్రజలకు అండగా ఉంటున్నారని అభినందించారు.





ప్రజా ప్రభుత్వంలో, ప్రజారోగ్యంలో పనిచేసే వారికే ప్రత్యేక గుర్తింపు సమచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. ఎంతో గౌరవం ఉన్న ఏఎన్ఎంలు, ఆశాలు బాధ్యతయుతంగా పనిచేయాలని జీతాలు విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని, అలాగే గౌరవ ముఖ్యమంత్రి ప్రకటించబోతున్న ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ఏఎన్ఎంలు, ఆశాలకు అవకాశం కల్పిస్తామన్నారు. ఆశా మైముద తమ సమస్యలను, పని భారాన్ని ఎమ్మెల్యే నాయిని కి వివరించి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ , డాక్టర్ కే లలితాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ ఇఫ్తాకర్ అహ్మద్ ప్రోగ్రాం అధికారి ఎన్ సి డి, డాక్టర్ నాగరాజు ప్రోగ్రాం అధికారి ఎం సి హెచ్,వి అశోక్ రెడ్డి డిఈఎంఓ, ఎల్ చంద్రశేఖర్ హెచ్ఇఇఓ, పట్టణ ఆరోగ్య కేంద్ర ఆశాలు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ న్యూ ఢిల్లీ బృందం పర్యవేక్షణ

ఏటూరు నాగారం అక్టోబర్ 25. మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాలలో దేశవ్యాప్తంగా కాలేజీలో నాణ్యత ప్రమాణాలపై ఇచ్చే గుర్తింపు ప్రక్రియలో నేషనల్ అసెస్మెంట్ అక్రిడేషన్ కౌన్సిల్ ( ఎన్ .ఏ. ఏ. సి. ) బృందం రెండు రోజులపాటు అక్టోబర్ 23 నుండి అక్టోబర్ 24 వరకు సందర్శించి వివిధ విషయాలపై అధ్యయనం చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కళాశాలలో అందుతున్న సదుపాయాలు బోధన పద్ధతులు అవలంబిస్తున్న విధానాలను పరిశీలించింది. అదేవిధంగా విద్య ప్రమాణాలు ఎలా ఉన్నాయని అధ్యయనం చేశారు. నాణ్యత ప్రమాణాల ఆధారంగా గ్రేడ్లు కేటాయించేందుకు నివేదికను సీల్ కవర్లో బెంగళూరులోని ఎన్ ఏ ఏ సి ప్రాంతీయ కార్యానికి పంపారని ప్రిన్సిపాల్ రాధిక తెలియజేశారు. ఎన్ ఏ ఏ సి బృందంలో ప్రొఫెసర్ వెంకట చలపతి వైస్ ఛాన్సర్ కర్పగం అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ తమిళనాడు మరియు మెంబర్ కోఆర్డినేటర్ గా డాక్టర్ నారాయణ ప్రసాద్ ప్రొఫెసర్ ఇందిరాగాంధీ



నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ న్యూ ఢిల్లీ అదేవిధంగా మెంబర్ గా డాక్టర్ సుధాకర్ ప్రిన్సిపల్ షేత్ జే ఎన్ పాలివాల కాలేజ్ పల్లి రాయగడ్ మహారాష్ట్ర నికి చెందినవారు ఆ బృందంలో ఉన్నట్లు తెలియజేశారు. వారికి కళాశాల



ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక గత ఐదేళ్లలో నిర్వహించిన ముఖ్యమైన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళాశాల నాణ్యత ప్రమాణాల గురించి వివరించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల మరింత అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎన్ ఏ ఏ సి బృందం వారు కళాశాలలోని వివిధ రకాలైనటువంటి డిపార్ట్మెంట్స్ అన్నింటిని తనిఖీ చేసి క్రైటీరియా 1 నుండి క్రైటీరియా 7 వరకు ప్రతి అంశాన్ని పరిశీలించి వివిధ రకాలైన డిపార్ట్మెంట్ హెడ్స్ తో సమావేశమై ముఖ్యమైన సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ బృందం వారు విద్యార్థుల



యొక్క నాణ్యత ప్రమాణాలు వారి యొక్క గ్రేడ్లు వారి యొక్క రిజల్ట్ యొక్క పర్సంటేజ్ ని అదే విధంగా కాలేజీ యొక్క రికారడ్స్ ని మెయింటెనెన్స్ యొక్క పద్ధతులను కాలేజ్ యొక్క వాతావరణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మరియు ల్యాబ్స్ లను కూడా పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులతో విద్యార్థుల తల్లిదండ్రులతో పూర్వ విద్యార్థులతో కళాశాలలోను ఉద్యోగులతో వివిధ రకాల విభాగాల అధికారులతో సమావేశం అయ్యారు. అదేవిధంగా ఎన్ఎస్ఎస్ పిఓ తోటి అదేవిధంగా సమావేశం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలను క్రీడా విభాగాలను సందర్శించి కమిటీ సభ్యులు విద్యార్థుల ప్రగతి పథకాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. మరియు డిజిటల్ వీడియో రికార్డింగ్ స్టూడియో వసతులు కూడా సభ్యులు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా సందర్శించడానికి గురుకుల సొసైటీ నుండి ఓ ఎస్ డి గా ఉన్నటువంటి డాక్టర్ సతీష్ గౌడ్ , డాక్టర్ నీరజ సిన్హా ఈ కార్యక్రమంలో కళాశాలలోని టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# 31 వసతి గృహాల్లో అధికారులు రాత్రి బస



**విద్యార్థుల తో కలసి రాత్రి భోజనం, ఉదయం అల్పాహారం**

**వసతి గృహాల్లో అవసరమైన,**

**అత్యవసర మరమ్మత్తులు వివరాల సేకరణ**

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 25 (మేజర్ న్యూస్): జిల్లాలోని 31 వసతి గృహాలను గురువారం అధికారులు తనిఖీ చేసి, రాత్రి బస చేశారని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, ఎంపి ఓలు, ఇతర అధికారులు మొత్తం 31 మంది అధికారులను వసతి గృహాలను తనిఖీ చేసి రాత్రి బస చేసి, విద్యార్థుల తొ కలసి రాత్రి భోజనం, ఉదయం అల్పాహారం చేసి, వసతి గృహాల్లో అవసరమైన, అత్యవసర మరమ్మత్తులు వివరాల సేకరణ చేయాలని సూచించడం జరిగిందని తెలిపారు. 31 వసతి గృహాల్లో అధికారులు విద్యార్థుల స్టడీ అవర్స్ గమనించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను సందర్శించి విద్యార్థులతో అధికారులు భేటీ అయ్యారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కు లు పరిశీలించారు. అన్ని తరగతి గదులను, డార్మెటరీ, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి అందుబాటులో ఉన్న వసతి సదుపాయాలు పరిశీలన జరిపారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి వసతి గృహాల్లో నిద్రించారు. వసతి గృహాల్లో అవసరమైన అత్యవసర మరమ్మత్తులు, అలాగే త్రాగునీరు సమస్యలు, వసతి గృహాల్లో అధికారులు సేకరించిన సమస్యల పై పూర్తి వివరాలతో శనివారము కలెక్టరేట్ లో సమావేశంనిర్వహించ బడునని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.





# బాధితులకు సీఎంఆర్ చెక్‌ల పంపిణీ



చిట్యాల, అక్టోబర్ 25 మేజర్ న్యూస్: అనారోగ్యంతో 1బాధపడి ప్రయివేటు హస్పిటల్ లో మెరుగైన వైద్యం చేయిగీచు కున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకట్రావుపల్లి(సి), చింతకుంట రామయ్య పల్లి గ్రామాలకు చెందిన చిలుకల ఐలుకొంరు, ఏనుగు పుష్ప లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. బాధితులు అస్పత్రి లో ఖర్చు చేసిన బిల్లులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో ప్రభుత్వం నుంచి చెక్కులు మంజూరి అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాయకొమురు, గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, దానవేణి రాయకొమురు, మెంగని నటరాజ్, పిట్టల సాంబయ్య, శ్రీధర్, బొజ్జం వేణు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరు నదిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం



కాటారం, అక్టోబర్ 25, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలోని గంగారం గ్రామ సమీపంలోని మానేరు నదిలో ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. నీటిలో కొట్టుకు రావడంతో గమనించిన స్థానికులు ఒకసారి భయాందోళనలకు గురయ్యారు. దీంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటా హుటిన ఘటన స్థలానికి వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు మృతదేహాన్ని మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి పోస్టుమార్టం నిమిత్తం పంపించారు. మృతురాలికి సంబం ధించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఎవరైనా మహిళ మృతదేహాన్ని గుర్తించినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్ కు రావాలని. ఈ ఘటనపై పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి



## స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 25,మేజర్ న్యూస్(సూర్య):కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూరైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఇబ్బందు లు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని, సాంకేతిక కారణాలతో రుణమాఫీ వర్తించని రైతులకు తాను బాధ్యత తీసుకొని రుణమాఫీ జరిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రేడ్ వన్ వడ్లకు 2320, సాధారణ వడ్లకు 2300, సన్న వడ్లకు 500 బోనస్ గా చెల్లించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 23 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల పైన పంట రుణాలు తీసుకున్న రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. అందుకు సంబంధించి త్వరలోనే మార్గదర్శకాలు విడుదల కానున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అప్పులు తీసుకొచ్చి మరీ



రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తూ వారికి అండగా ఉంటుందన్నారు. డిసెంబర్ 9వ తేది లోపు మొత్తం 42 లక్షల మంది రైతులకు 31 వేల కోట్ల రూపాయల పంట రుణాలు మాఫీ చేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, డిఏఓ రామారావు నాయక్,డీసీవో రాజేందర్ రెడ్డి,తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ విజయశ్రీ, ఏవో చంద్రన్ కుమార్,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు మాచర్ల కుమారస్వామి, గోలి శ్రీనివాస్,మారపాక వసంత్, పీఏ సీస్ డైరెక్టర్ చట్ల యాకయ్య,తోట అంజయ్య,చింత ఎల్లయ్య,సీఈఓ ముగ్దుమ్ తదితరులు పాల్గొన్నారు.

---

# త్వరలో నెరవేరనున్న జర్నలిస్టుల కల

### యూనియన్లకు అతీతంగా దరఖాస్తుల స్వీకరణ

### టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మదు

### ప్రెస్ క్లబ్ లో జర్నలిస్ట్ ల ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాల ఆవిష్కరణ

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:త్వరలో జర్నలిస్టుల కల నెరవేరనుందని యూనియన్లకు అతీతంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మదు అన్నారు. మీడియా అకాడమీ చైర్మేన్ శ్రీనివాసరెడ్డి ఆదేశాలతో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆప్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయూ అనుబంధ సంస్థ) ఆద్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మదు జర్నలిస్ట్ ఇంటి స్థలాల దరఖాస్తు స్వీకరణ పత్రాలను శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్లో జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి సామంతుల శ్యామ్ ఆద్వర్యంలో విడు దల చేశారు.ఈ సందర్భంగా గాడిపల్లి మధు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న జర్న లిస్టుల కల నెరవేరబోతుందని, గత ఏ ప్రభుత్వాలు కూడా జర్నలిస్టుల సంక్షే మం దిశగా అడుగులు వేయలేదని, మొట్టమొదటి సారిగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టి యూడబ్ల్యూ జే (ఐ జేయు) రాష్ట్ర కమిటీ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం దరఖాస్తు స్వీకరణ పత్రాన్ని విడుదల చేయడం చాలా సంతోషమని తెలిపారు .జిల్లాలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్ యూనియన్లకు అతీతంగా ఇంటి స్థలాల కోసం అప్లికేషన్ నింపి జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు క్యాతం సతీష్ కుమార్, సామంతుల శ్యామ్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీకి పంపిచాల్సిందిగా తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రతి జర్నలిస్ట్ ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కుమార్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్యామల శ్రీనివాస్, తెంజు అధ్యక్షులు సాం బయ్య, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ తోపాటు సీనియర్ రిపోర్టర్ సర్వేశ్వరరావు ,సనిగల లక్ష్మన్,మెండ మల్లేష్, బత్తుల మల్లయ్య,గోవు రామస్వామి, గజ్జల రాజయ్య, లక్ష్మణ్ ,దూలంరవి,సుధాకర్ తో పాటు జిల్లాలోని అన్ని మండలాల జర్నలిస్టులు,ఐజేయు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.





## హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్‌సిసి యూనిట్ మంజూరి

హసన్ పర్తి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): హసన్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎన్ సి సి యూనిట్ మంజూరైనది. గురువారం కళాశాల ప్రిన్సిపల్ ఎన్ సునీత తెలిపారు. సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. బాలికలకు ఎన్ సి సి యూనిట్ రావడం పట్ల వారికి ఉన్నత చదువుల్లో, ఉద్యోగ అవకాశాల్లో ఎన్సిసి సర్టిఫికెట్ ఉపయోగపడుతుందన్నారు. ఎన్ సి సి యూనిట్ రావడం పట్ల కళాశాల అభివృద్ధి కమిటీ కోశాధికారి చేకిలం రాజేశ్వరరావు, యూనిట్ ఏఎన్ఓ ఆర్. సుమలత, విద్యార్థులు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

## విధి నిర్వహణలో అలసత్వం వద్దు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ క్రైం అక్టోబర్ 25 సూర్య న్యూస్: పోలీస్ అధికారులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు తెలిపారు. నెలవారీ నేర సమీక్షా భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తూ సమాచారం వుండాలని, సోషల్ మీడియా లోప్రచారం అయ్యే కథనలపై అధికారులు




దృష్టి సారించాలని, అలాగే వదంతులు వ్యాప్తి చేసే వ్యక్తులు, సంస్థలపై కన్నేసి ఉంచాలని సూచించారు. నేరాల నియంత్రణ కై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, రాత్రి సమయాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులతో పాటు, సిపి కార్యాలయం ద్వారా వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, యాంటీ డ్రగ్స్ వి బాగానికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో డీసీపీలు షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్ అదనపు డీసీపీ రవి తో పాటు ఏసీపీ, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ అర్బన్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్: విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంపొందించు కునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ నర్మెట్ట మండలంలో పర్యటించి కేజీబీవీ తరగతి గదులను, మోడల్ హై స్కూల్ భోజనశాల ను సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అడిగి తెలుసు కున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేజీబీవీ విద్యార్థులకు కావలసిన అదనపు గదులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మౌలిక వసతుల కల్పనలో అధికారులు పర్యవేక్షణలు చేపట్టాలని తెలిపారు.10వ






తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ 100 శాతం ఫలితాలు సాధించాలని, విద్యార్థులు విద్యపై ఆసక్తి పెంపొందించుకొని ఇష్టతతో చదివి 10 / 10 సాధించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ, విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉత్తమ ఫలితాలు



రాబట్టాలని అధికారులకు సూచించారు. కావలసిన అదనపు వసతుల కొరకు ప్రతిపాదనలు అందించాలన్నారు. మోడల్ స్కూల్లో వంట గదిని సందర్శించి ఆహార వస్తువులను పరిశీలించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి, మీ సేవ పెండింగ్ దరఖాస్తులను రిజిస్టర్ ల ద్వారా పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ క్రింద అందించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి రాము, మండల విద్యాశాఖ అధికారి అయిలయ్య, నర్మెట్ట తాసిల్దార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు సైకిలను పంపిణి చేసిన మంత్రి



వరంగల్ ప్రతినిధి అక్టోబర్25 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ బట్టల బజార్ లోని ఆంధ్రబాలిక ప్రభుత్వోన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులకు కొండా మురళీధర్ రావు జన్మదినోత్స వాన్ని(అక్టోబర్ 23) పురస్కరించుకుని సైకిల్ లను పంపిణి చేసిన అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ. శుక్రవారం మడిపెల్లి కృష్ణ ఆధ్వర్యంలో అంధ్రబాలిక విద్యార్థుల కోసం సైకిల్ లు పంపిణి కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు.మంత్రి చేతుల మీదుగా వారికి సైకిల్ లను పంపిణీ చేశారు.బాలికలతో కలిసి సైకిల్ తొక్కి వారిని ఉత్సాహపరిచారు.బాగా చదువుకొని కష్టపడి పొంచిపోషించిన తల్లిదండ్రుల పేరు,పాఠాలు బోధించిన పంతుల పేర్లు తీసుకురావాలని కోరారు.చదువు తో పాటు,ఆటలు, పాటల పోగ్రాంలో పాల్గొంటు ప్రత్యేక లక్షణాలను కనబర్చాలని మంత్రి విద్యార్థుల తో మాట్లాడుతూ వారిని ప్రోత్సహించారు.



## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను

# త్వరితంగా పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పలు ప్రభుత్వ పాఠశాలల్లో పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

వర్ధన్నపేట అక్టోబర్25(మేజర్ న్యూస్ సూర్య):వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ఉర్దూ, తెలుగు మీడియం పాఠశాలల ను, కట్యాల జెడ్పి పీఎస్ పాఠశాలను సంగెం మండలంలోని కొత్తగూడెం, కాపుల కనపర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యత తో చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 645 అభివృద్ధి పనులను గుర్తించి మంజూరు చేయగా అందులో సుమారు 400 పనులను పూర్తయ్యాయని, మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు పూర్తయిన పనులకు బిల్లుల చెల్లింపు నిమిత్తం చిత్రాలతో సహా సంబంధిత ఇంజనీర్ తో ధ్రువీకరించి పంపాలన్నారు. ఈ సందర్భంగా కాపుల కనపర్తి పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందియాలని, మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సరిపోకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రధానోపాధ్యాయునికి షో కాజ్ నోటీసు జారీ చేయాలని





జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించాలని, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్ బ్లాక్ ను వెంటనే మరమ్మతులు చేపట్టి ఉపయోగంలోకి తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు



# మండలంలో పర్యటించిన అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్



## స్వచ్ఛభారత్ మిషన్ కింద మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు అధికారి శ్రీనివాస్

కమలాపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండలంలో స్వచ్ఛభారత్ మిషన్ కింద చేపట్టిన పనులను, ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు అధికారి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కమలాపూర్ మండలంలోని అంబాల, ఉప్పల్ పల్లి, ఉప్పల్, గుండెడు గ్రామాలలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి జరుగుతున్న పనులను కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబుతో కలిసి పరిశీలించారు. అంబాల గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్ ను పరిశీలించిన ఆయన ఒక కమ్యూనిటీ ఇంకుడు గుంతను నిర్మించాలని ఆ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఉప్పల్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో కంది సంపత్ అనే రైతు డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించి ఆ రైతుకు లబ్ధి చేకూరే విధంగా ఉపాధి హామీ పథకంలో గాని, హార్టికల్చర్ పథకం లో గాని లబ్ధిదారునిగా గుర్తించి రైతుకు సహాయం చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం ఉప్పల్ గ్రామపంచాయతీని సందర్శించిన ఆయన గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని రిజిస్టర్ లను పరిశీలించి, గ్రామపంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డి ఉండాలని, మరుగుదొడ్డి లేని ఇళ్ళను గ్రామపంచాయతీ అధికారులు గుర్తించి వారికి అవగాహన కల్పించి మరుగుదొడ్డి నిర్మించుకునేలా సహకారం అందించాలన్నారు. కమలాపూర్ మండలానికి సంబంధించి ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నివాస గృహాలన్నిటికీ వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండేలా చూడాలని, మరుగుదొడ్డి లేని ఇళ్లను గుర్తించి వారికి స్వచ్ఛభారత్ మిషన్ పథకంలో భాగంగా మరుగుదొడ్డి నిర్మాణం కొరకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం వస్తుందని అవగాహన కల్పించి, వారు నిర్మించుకునేలా తోడ్పాటునందించాలని పలు సూచనలు చేశారు. అనంతరం గుండెడు గ్రామపంచాయతీ పరిధిలో పెరబోయిన సంపత్ అనే రైతు



ఉపాధి హామీ పథకం కింద నిర్మించుకున్న పశువుల షెడ్డును పరిశీలించారు. చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయంతో పాటుగా పశువులు కూడా పెంచుకోవాలని, పశువులకు సంబంధించి షెడ్డును ఉపాధి హామీ పథకం కింద నిర్మించుకోవచ్చని ప్రభుత్వమే వాటికి నిధులు మంజూరు చేస్తుందని, ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అదనపు అధికారి ఆదేశాల మేరకు కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంటింటికి తిరిగి వ్యక్తిగత మరుగుదొడ్డి లేని నివాస గృహాల సమాచారం అంతా సేకరించి, మరుగుదొడ్డి నిర్మించుకుంటామని తెలిపిన లబ్ధిదారులకు సంబంధించిన ఆధార్ కార్డు, జాబ్ కార్డు, వ్యక్తిగత బ్యాంకు ఖాతా, రేషన్ కార్డు తదితర అవసరమైన పత్రాలు లబ్ధిదారుల వద్ద నుంచి సేకరించి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం లోగా అందజేయాలని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సిహెచ్ రవి, ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టెంట్ సంపత్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 3000కి చేరువలో

## బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు



ఖానాపురం అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపురం మండల కేంద్రం లో బిజెపి మండ లపార్టీ అధ్యక్షులు రాజు యాదవ్ మాట్లాడుతూ గత నెల రోజులుగా సాగు తున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలో చురుకుగా సాగుతుందని, గత 10 సంవస్సరాల బీజేపీ పాలనలో సాగిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఎప్పుడు లేని విధంగా మండలంలో పెద్ద సంఖ్యలో స్వచందంగా ఆన్లైన్ ద్వారా సభ్యత్వం చేసుకుంటున్నారని తెలిపారు.ఈ నెల 30 వ తారీకు వరకు జరుగు సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతూ ఇవ్వాల్సిందిగ మండల ప్రజలను కోరారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో 20 గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు బరిలో ఉంటారని తెలిపారు.మండలం లో 4 నుంచి 5 గ్రామ పంచాయతీ సర్పంచులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలువబోతున్నామని, మరొక 6 గ్రామాల్లో గెలుపు, ఓటమిని నిర్ణయించే శక్తి గా మండలంలో భారతీయ జనతా పార్టీ బలపడిందని తెలిపారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి



నెక్కొండ అక్టోబర్ 25: మత్స్యకారుల అభివృద్ధికి తగు కృషి చేస్తామని పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అన్నారు నెక్కొండ మండలం ముదిగొండ గ్రామంలో శుక్రవారం చెరువులో చేప పిల్లలు పోయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ముదిగొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు భూమాని మాధవరావు మట్ట బిక్షపతి ముదిరాజ్ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారక్షణలో పోలీసుల సేవలు

ఏటూరు నాగారం అక్టోబర్ 25. మేజర్ న్యూస్ సూర్య: అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పోలీస్ ఫ్లాగ్ డే ' సందర్భంగా సం స్మరణ కార్యక్రమాలను ఏటూరు నాగారం పోలీసు ల ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు. సిఐ ఆనుమల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ లు శుక్రవారం ఏటూరు నాగారం మండలంలోని రొయ్యూరు గ్రామంలో గ్రామ పెద్దలు ప్రజలతో మమేకమై గ్రామసభ నిర్వహించారు.






ఇట్టి గ్రామసభలో ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వికలాం గుడికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వీల్ చైర్ అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో సైడ్ కాల్వల నిర్మాణం పంచాయతీ ఎన్నికల తర్వాత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. వృద్ధుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధాపంలో తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి



చేయకుండా వారి బాగోగులు చూసుకోవాలని అన్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే పోలీస్ శాఖ వారిని సంప్రదించాలని పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ప్రజల రక్షణ లో పోలీసుల సేవలు, పోలీసులు చేసిన ప్రతిభ, త్యాగాలు మొదలగునవి విషయాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏటూర్ నాగారం స్టూడెంట్స్ కు పదవ తరగతి. మరియు ఇంటర్మీడియట్ వరకు విచక్షణతో కూడిన మొబైల్ వాడకం.పై అవగాహన కల్పించారుతెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో డిగ్రీ కాలేజీ ఏటూరు నాగారం విద్యార్థులకు యువత కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేణుక. అధ్యాపకులు పోలీస్ అధికారులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం విద్యార్థులకు ఓపెన్ హౌస్ నిర్వహణ





ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 25 (మేజర్ న్యూస్): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఓపెన్ హౌస్ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. ములుగు టౌన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల మరియు కళాశాలల విద్యార్థులు దాదాపు 350 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిష్ణాతులైన అర్మడ్ ఫోర్స్ అధికారులు సిబ్బంది స్వయంగా పిల్లలకు అన్ని రకాల ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు. పోలీసులు రోజు వారి ఉపయోగిస్తున్న ఆయుధాలైన ఏకే 47, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, కార్బన్, 9 ఎంఎం పిస్టల్, బీడీ టీమ్, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్స్ తదితర విభాగాల వారీగా స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా శబరిష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా దేశ భవిష్యత్తుకే పట్టుకొమ్మలాంటి విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ యొక్క పనితీరు ప్రజల భద్రతకై పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను వివరించడంలో భాగంగా ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగినదని, విద్యార్థులకు ఆయుధాల పనితీరును రిజర్వ్డ్ ఇన్స్పెక్టర్ హోదా గల అధికారులతో అవగాహనా కల్పించడం జరిగినదని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఆయుధాల ప్రదర్శన వాటి పనితీరు, బాంబు డిస్పోసల్ టీం, రియట్ గేర్ వంటి పరికరాలపై, శి టీమ్స్, భరోసా కేంద్రంలో మహిళల భద్రత కై పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను వివరించడం జారిగినదని విద్యార్థులకు వీటి పట్ల అవగాహన కలిగి ఉండడం అవసరమని విద్యార్థి దశలోనే మంచి చెడు తారతమ్యాలను వారికీ తెలియచేయడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడుతాయాని ఎస్పీ తెలియచేసారు. ఎస్పీ విద్యార్థులతో




మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు కన్న కళలను సాకారం చేయాలనీ దాని కోసం కష్టపడి చదివి ఉన్నత స్థాయి చేరుకోవాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మాదక ద్రవ్యాల ను సేవించడం అమ్మడం నేరంగా పరిగణించబడుతుందని మాదకద్రవ్యలను ఉపయోగిస్తే ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారని తమ పరిసరాలలో ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడుతున్నట్లు ఏదైనా సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ వారికి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని వారి వివరాలు గొప్యంగా ఉంచబడుతాయాని తెలియచేసారు. బాలికలు, మహిళల భద్రత కై తెలంగాణ పోలీస్ వారు రూపొందించిన టి సేఫ్ యాప్ ను తమ మొబైల్ లో ఉంచుకోవాలని. సైబర్ నేరాల బారిన పడకూడదని ఆ సంబంధిత లింకులను క్లిక్ చేయరాదని,సైబర్ మోసానికి గురి అయితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేయాలనీ ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి సదానందం ములుగు డీఎస్పీ రవీందర్, ములుగు సిఐ శంకర్,ఆర్ ఐ అడ్మిన్ వెంకటనారాయణ, ఆర్ఐ హోంగారడ్స్ తిరుపతి రెడ్డి, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు, ఆర్ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖరీఫ్ 24-25 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు

## అడిషనల్ కలెక్టర్ మహేందర్

ఏటూరు నాగారం అక్టోబర్ 25. మేజర్ న్యూస్ సూర్య: ఖరీఫ్ 2024 25 సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు. చేయవలసిన పద్ధతులపై ఏటూరునాగారంలోని రైతు వేదికలో ఏటూర్ నాగారం, కన్నాయిగూడెం, మంగపేట వాజేడు, వెంకటాపురం మండలం లకు సంబంధించి ఈరోజు పౌరస రఫరాల శాఖ ద్వారా అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి గారి ఆధ్వర్యంలో పి పి సి సెంటర్ ఇన్చార్జి లకు, బుక్ కీపర్ లకు, వ్యవసాయ అధికారులకు మరియు ఆదర్శ రైతులకు శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ గారు పలు సలహాలు మరియు సూచనలు కొనుగోలు కేంద్రాల నిర్వహించే వారికి ఇచ్చారు ముఖ్యంగా రైతుల కొనుగోలు వివరాలు మరియు చెల్లింపులకు సంబంధించి ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో మరియు తేమశాతం గుర్తించడం దొడ్డు రకం మరియు సన్నధాన్యం రకం గుర్తించడం దొడ్డు రకం సన్న రకం దాన్యం ఆన్లైన్లో నమోదు చేయవలసిన విధానాలు మరియు గ్రేయిన్ కాలిపర్ మరియు హస్కోరిమూవర్ పరికరముల ద్వారా సన్నధాన్యం మరియు దొడ్డు ధాన్యం ఏ విధంగా గుర్తించాలో పౌరసరఫరాల శాఖ అధికారుల ద్వారా సూచించారు .ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీ బిరాంపతి పౌరసరఫరాల



అధికారి పైసల్ హుస్సేన్ డి సి ఓ సర్దార్ సింగ్ జిసిసి మేనేజర్ జిల్లా వ్యవసాయ అధికారిని మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు బుక్ కీపర్ లు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదర్శ రైతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ గారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించేవారు రైతుల నుండి వచ్చే దాన్యం పారదర్శకంగా కొనాలని వారిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని నీళ్ల మరియు ఇతర మౌలిక వసతులు కల్పించాలని కొన్న ధాన్యం వెంటనే ట్రాన్స్ పోర్టు కాంట్రాక్టర్ల ద్వారా ట్యాగింగ్ చేయబడిన మిల్లులకు పంపించాలని సూచించారు ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ ఏ క్యూ ప్రమాణాలు పాటించకుండా ఇంకా ఏమైనా అవకతవకలకు పాల్పడితే కొనుగోలు కేంద్రం నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశాలు జారీ చేశారు.






## అక్కల మాధవ్ మాదిగ మృతి ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరనిలోటు

### ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జులు రామ్ రామచంద్ర మాదిగ..శంకర్ మాదిగ

టేకుమట్ల అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రాఘవపూర్ గ్రామానికి చెందిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ మండల నాయకులు అక్కల మాధవ్ మాదిగ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న టేకుమట్ల మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల ఇన్చార్జులు రామ్ రామ్ చందర్ మాదిగ, రేణు కుంట్ల శంకర్ మాదిగ యాభై కేజీల బియ్యాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు అక్కల మాధవ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించేవాడని, అక్కల మాధవ్ మాదిగఅకాల మరణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి తీరని లోటు అని, ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకులందరూ మాధవ్ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అక్కల మాధవ్ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని, అక్కల మాధవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నామని ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండల ఇన్చార్జులు రామ్ రామ్ చందర్ మాదిగ, రేణు కుంట్లశంకర్ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి మారేపల్లి కొమురయ్య, తెలంగాణ జన సమితి మండల అధ్యక్షులుఅంబాల రమేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అక్కల రాజయ్య, బోయిని కిష్టయ్య, అంబాల మూగయ్య, రేణు కుంట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సైనిక్ స్కూల్ విద్యార్థి నేవీ అగ్ని వీర్ కి ఎంపిక




ఖానాపూరం అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్: ఖానాపూరం మండలం లోని సైనిక పాఠశాల చెందిన రుద్రం కిషోర్ డిగ్రీ సెకండ్ ఇయర్ విద్యార్థి నేవీ అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపిక అవ్వడం ద్వారా తమ సైనిక్ స్కూల్, అశోక్ నగర్ ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాడని ప్రిన్సిపాల్ గట్ల సురేందర్ తెలియజేశారు.ఈ విద్యార్థి సిద్దిపేట చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలోని అత్యంత పేద కుటుంబానికి చెందిన విద్యార్థి .ఈ విద్యార్థి తల్లిదండ్రులు శ్రీనివాస్ లలిత లు వ్యవసాయ కూలీలు. అలాంటి నిరుపేద కుటుంబం నుండి సైనిక్ స్కూల్లో ప్రవేశించి మా శిక్షణ ద్వారా జూలైలో జరిగిన స్టేజ్ వన్ రాత పరీక్షలో ఉత్తీర్ణుడై ఆ తర్వాత సెప్టెంబర్ లో చెన్నైలో జరిగిన దేహ దారుఢ్య మరియు మెడికల్ పరీక్షల్లో ఉత్తీర్ణుడై శుక్రవారం రోజు అపాయింట్మెంట్ ఆర్డర్ పొందడం జరిగింది. ఈ విద్యార్థి ఒరిస్సా లోని ఇండియన్ నేవీలో నవంబర్ 7వ తేదీలోగా ఉద్యోగంలోకి ప్రవేశించడం జరుగుతుంది. ఎన్నికైన విద్యార్థిని ప్రిన్సిపల్ గట్ల సురేందర్, డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య, వైస్ ప్రిన్సిపాల్ కుమార్ మరియు ఇతర ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు సత్కరించడం జరిగింది.

## పేకాటరాయుళ్ల అరెస్టు

### రూ.44,820 నగదు స్వాధీనం

రేగొండ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని లింగాల క్రాస్ వద్ద శుక్రవారం రాత్రి రేగొండ పోలీసులు దాడులు చేసి పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో అంకం రాజేందర్ ఇంటి వద్ద.గంజి రజనీకాంత్, కొడగాని మల్లయ్య, నడిపెల్లి శ్రీనివాసరావు,అంకం రాజేందర్,కట్ల అన్నారెడ్డి గుండెకారి బాలకృష్ణ లు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో రేగొండ పోలీసులు వారిని అరెస్టు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారి వద్ద నుండి రూ. 44,820 నగదు, 5 మొబైల్స్, 2 బైకులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు రేగొండ పోలీసులు తెలిపారు.

## సైబర్ నేరగాండ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ మాలోత్ సురేష్



నర్సింహులపేట అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్. సైబర్ నేరగాండ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్ఐ మాలో సురేష్. మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి వేణు అనే వ్యక్తి హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్నాడు. అతనికి టెలిగ్రామ్ లో ఓ కంపెనీకి సంబంధించిన లింకు రావడంతో ఓపెన్ చేశాడు ఆ కంపెనీలో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయి అని ఆశ చూపడంతో ఏడు లక్షల 69 వేల 360 రూపాయలు పెట్టుబడి పెట్టి మోసపోయాడు మోసపోయిన అని తెలుసుకొని సైబర్ క్రైమ్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో ఒక లక్ష అయిదు వేల మూడు రూపాయలు హోల్ లో పెట్టగలిగారు. ఈ విషయంపై వేణు ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు.

# రక్తదానం కృషికి జాతీయ పురస్కారం అందుకున్న రాజు



### వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు స్విమ్మర్ రాజు

ఖానాపూరం అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ , ఒరిస్సా రాష్ట్రాలలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంగా , స్వచ్ఛందంగా , సామాజిక మార్పు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మానవతావాదులను వివిధ రంగాలలో అత్యున్నతమైన సేవలు అందించిన వారికి , రక్తదానం చేస్తున్న వారికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ , వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి మదర్ థెరిస్సా , సామాజిక అంశాలపై అవగాహన కలుస్తున్న యువకులకు స్వామి వివేకానంద , విద్య అభివృద్ధి కోసం చిన్న పిల్లలను ప్రోత్సహిస్తున్న వారికి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దళిత గిరిజన చైతన్య పరిచేవారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నదాతలకు డొక్కా సీతమ్మ , ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణ , కవులకు గుర్రం జాషువా సంగీత నేపథ్యంలో ఉన్నవారికి లతా మంగేష్కర్ లాంటి భారత దేశ మహానీయుల స్ఫూర్తితో జాతీయ పురస్కారం – 2024 ను ఐఎంఎ హాల్ సత్తెనపల్లి , పల్నాడు జిల్లా అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెల్ప్ ఫౌండేషన్ 3వ వార్షికోత్సవం సందర్భంగా హెల్ప్ ఫౌండేషన్ ,ఫౌండర్ కంచర్ల బుల్లిబాబు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఇందులో రక్తదానంపై సేవలందించిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆరమ్డ్ రిజర్వు ( ఏ.ఆర్ ) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి రమనీల దంపతుల పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు స్విమ్మర్ రాజు గత 20 సంవత్సరాలుగా స్వయంగా నేను 36 సార్లు రక్తదానం చేయడం , తలసేమియా చిన్నారుల కోసం 63 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం , ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,645 మందికి ఉచితంగా రక్తం అందించడం , 5 రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం దీనితోపాటు అన్నదానం అవయవదానం విద్యాదానం , హరితహారం స్వచ్ఛ – భారత్ , కరోనా ( కోవిడ్ – 19) కష్టకాలంలో ప్లాస్మాదానం ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను. ఈ పురస్కారానికి ఎంపిక చేసి , పురస్కారం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు సూపర్డెంట్ ఆఫ్ సి.ఎస్.సి కోర్టు హైదరాబాద్ శ్రీమతి పి.వి.పి అంజనీ కుమారి ఎన్.రామచంద్రరావు హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ కంచర్ల బుల్లిబాబు రమ్య , మహాలక్ష్మి చేతుల మీదుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ పురస్కారం 2024 ' ను అందుకోవడం జరిగింది. ఈ పురస్కారాన్ని రక్తదాతలందరికీ అంకితం చేస్తున్నాను. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు , బంధుమిత్రులకు , నా యొక్క గురువులకు , వరంగల్ పోలీస్ శాఖ వారికి , రక్తదాతలకు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ , నా యొక్క ప్రత్యేక కృతజ్ఞతలు అని కన్నే రాజు తెలిపారు.

## కూండ్రు రాజమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

### వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్



వేలేరు అక్టోబర్ 25 సూర్య న్యూస్ : మండల కేంద్రంలోని 6వ వార్డుకు చెందిన కూండ్రు రాజమ్మ ఇటీవల మరణించగా ఆ యొక్క నిరుపేద కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి రాజమ్మ కుటుంబానికి 50 కిలోల రైస్ బ్యాగు అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ తెలిపారు.ఈ కార్యక్రమం లో వేలేరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ గ్రామ శాక అధ్యక్షులు జుర్రు సంపత్,వార్డు మెంబర్ బైరి అనిల్,గుండు రమేష్, ఎస్ సీ సెల్ మండల ‹పదాన కార్యదర్శి అక్కల శంకర్,యూత్ కాం‹గెస్ ఉపాధ్యక్షులు అక్కల ప్రశాంత్, ‹పదాన కార్యదర్శి జెట్టి అరవింద్, యువజన నాయకులు కూరపాటి శ్రీకాంత్,గుండు సాంబరాజు,ఆరిఫ్,గణేష్, ముకేష్, సంఘ సభ్యులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..




## పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి ఎల్ రవి

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు జిల్లా కార్యదర్శి ఎల్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ వెంటనే విడుదల చేయాలని శుక్రవారం వెంకటాపూర్ తహసీల్దార్ కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి ఎల్ రవి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేండ్ల నుండి పెండింగులో ఫీజు రీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ 6,500 పైగా పెండింగ్ లో ఉన్నాయని, వాటిని విడుదల చేయకపోవడం వల్ల వారి సర్టిఫికేట్ కోసం ప్రైవేటు యాజ మాన్యాలకు డబ్బులు కట్టి వారే తమ సర్టిఫికెట్స్ తీసుకుని వస్తున్నారని, పై చదువులకు వెళ్ళలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. కావున తక్షణమే పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్ షిప్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రవితేజ, కమిటీ సభ్యులు భరత్, రాము, సిద్దు, రాజు, పవన్, ఆదిత్య, గణేష్ లు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి

### తమ్మడపల్లి జి నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు పాదయాత్ర

### తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

జఫర్ గడ్, అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను, రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తమ్మడపల్లి జి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించి, అనంతరం తాసిల్దార్ కార్యాల ఎదుట ధర్నా నిర్వహించి. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ శంకరయ్యకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల వాగ్దానంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి ఆంక్షలు షరతులు లేకుండా వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా ఇప్పటివరకు రైతులకు అందడం లేదని ఎద్దేవ చేశారు. రైతు భరోసా డబ్బులు వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రైతు ఖాతాలో వెయ్యాలని డిమాండ్ చేశారు. ఐకెపి సెంటర్లలో రైతులు తీసుకువచ్చే ధాన్యానికి, తాలు పేరుతో కోతల పేరుతో కోస్తే, మంచిగా ఉండదని హెచ్చరించారు. ఐ కెపి సెంటర్లో ధాన్యం తీసుకువచ్చే రైతులకు నీడ, మంచినీరుతోపాటు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఐకెపి సెంటర్కు రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని వెంటనే టోకెన్ ఇచ్చి రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు అకౌంట్లో పడేవిధంగా ప్రభుత్వం చూడాలన్నారు. రైతులకు ఇచ్చే 500 బోనస్ ను ఎలాంటి షరతులు ఆంక్షలు లేకుండా వరి పండించిన ప్రతి రైతుకు బోనస్ ఇవ్వాలని అన్నారు. మా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధరణి ఎత్తివేసి, రైతుల భూముల సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోకిచ్చి సంవత్సరం అవుతున్న రైతుల భూముల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ చిన్నంగా ఉన్నాయన్నారు. కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ, రైతుల భూముల సమస్యలు




పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ యొక్క ర్యాలీ సూచన మాత్రమే. రారున్న వారం రోజులలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, ఐకెపి సెంటర్లో సౌకర్యాలు, రైతులకు బోనస్, ధరణి సమస్యలు పరిష్కరించని పక్షంలో ప్రభుత్వ కార్యాలయం ఎదుట రైతులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎండి షబానా ,కాట సుధాకర్, గుండెబోయిన రాజు,నక్క యాకయ్య , గంగరాజు, వడ్లకొండ సుధాకర్ ,నర్సింగ్ రోజు, నల్ల తీగల శ్రీనివాస్, సాయి, నర్సింగ్, వేల్పుల రవి, ప్రభాకరు ,వీ రాజు, తాటికాయల రేణుక, శోభ, నాగరాజు, పులిగిల్ల ,తదితరులు పాల్గొన్నారు

## వర్ధన్నపేట నియోజకవర్గ విలీన గ్రామాల అభివృద్ధి పై సమీక్ష

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ ప్రతినిధి అక్టోబర్25 మేజర్ న్యూస్(సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గంలోని విలీన గ్రామాల అభివృద్ధి పై పలు అంశాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారంవర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు,నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే తో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో గల గ్రేటర్ వరంగల్ లోని 13 డివిజన్లలో పలు పథకాల క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి,శానిటేషన్,అంతర్గత రహదారులు జంక్షన్ల అభివృద్ధి, స్మశాన వాటికలు,వీధి దీపాలు తదితర అంశాలపై డివిజన్ల వారీగా అధికారులతో కూలంకషంగా సమీక్షించి సమర్థంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.అనంతరం మాట్లాడుతూ గతంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో విలీన మైన గ్రామాలు పలు సమస్యల తో డివిజన్లు అభివృద్ధి కి నోచుకోలేదు అన్నారు.ఇప్పుడు పూర్తి స్థాయి లో విలీన గ్రామాల అభివృద్ధి కి పలు పథకాలు అమలు చేసి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారుల కు దిశ నిర్ధేశం చేశారు.

## బాధితులకు సత్వర న్యాయం అందించేలా పోలీస్ కృషి చేయాలి



### ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న

### మొబైల్ ఫోన్ల రికవరీ మరింతగా పెంచాలి

### జిల్లా ఎస్పీ డా. శబరిష్

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 25 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ శుక్రవారం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఈ నెలలో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దొంగతనాలు, ఆర్థిక నేరాలలో ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తును ముమ్మరం చేయాలని పోగొట్టుకున్న నగదు లేదా వస్తువులను బాధితులకు అప్పగించేలా కృషి చేయాలని ఇందుకోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్ద ఎత్తున సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరిగినదని ఇప్పటికే జిల్లా ప్రారంభం నుండి చివర సరిహద్దు వరకు నలుమూలలా కవర్ చేస్తూ 370 సీసీటీవీ కెమెరాలను అమర్చగలిగామని ఇంకా గ్రామస్థాయిలో మరిన్ని కెమెరాలు ఏర్పాటు చేసే దిశగా సన్నాహాలు చేయాలని అధికారులకు తెలియజేశారు. ప్రజావాణి, గ్రామ సభలలో పోలీస్ శాఖకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విని వాటి పరిష్కార దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. గంజాయి తరలించిన అమ్మిన వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని గంజాయి తరలించే, అమ్మే వారిపై నిఘా వ్యవస్థను బలోపేతం చేసామని పట్టుబడిన వారిపై నార్కోటిక్స్ చట్టం ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నామని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్, డిఎస్పి డిసిఆర్బి రాములు, సీఐ ములుగు శంకర్, సిఐ పస్రా గద్ద రవీందర్, సిఐ ఏటూరునాగారం అనుముల శ్రీనివాస్ సిఐ వెంకటాపురం కుమార్, ఎస్ఐ ములుగు వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటాపూర్ సతీష్, ఎస్సై తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై ఏటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్సై మంగపేట టీవీ సూరి, ఎస్సై వాజేడు హరీష్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్, ఎస్ఐ డిసిఆర్బి ఎస్ఐ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవి ఆర్వో ప్లాంటును మరమ్మతు చేయించిన బుడిగ సతీష్ గౌడ్



గూడూరు అక్టోబర్ 25 మేజర్ న్యూస్( సూర్య) మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో ఆర్వో ప్లాంటును గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ మరమ్మతు చేయించారు. సుమారు నాలుగు ఏళ్లుగా పనిచేయకుండా ఉన్న ప్లాంటు ను బుడిగ సతీష్ తన సొంత ఖర్చులతో మరమ్మతు చేయించి, తాగునీటి సమస్యను పరిష్కరించారు. శుక్రవారం పాఠశాల పర్యవేక్షణకు విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి జే రవికుమార్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ రీ ఓపెనింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ సునీత,ఉపాధ్యాయిని బృందం పాఠశాల విద్యార్థినులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీను కస్తూరిబా పాఠశాల అధ్యాపకుల సిబ్బంది పాల్గొన్నారు.

## 48 గంటల దీక్షను విరమించిన టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి







గూడూరుఅక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య ): కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల పాటు దీక్ష నిర్వహిస్తున్న ఎండి రహీం పాషా, భూక్య సురేష్, బోడ ఎల్లయ్య,నూకల అశోక్, ఎండి హైమద్,మైదం రాజు, దోమ వెంకన్న,చిదురు అనిల్, నాగేంద్రబాబు, బి ఆర్ ఎస్ నాయకులను శుక్రవారం రోజు మధ్యాహ్నా 12 గంటలకు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో దీక్ష విరమింప చేశారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆరే వీరన్న గుండెగమాజీ ఎంపిటి బోడ కిషన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు. మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్. సీనియర్ నాయకులు వాంకుడోత్ కటార్ సింగ్ టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న సొసైటీ డైరెక్టర్ రెడ్ల రమేష్. నాయకులు కాయ్ తోజ దేవేంద్ర చారి రాజారామ్. సంపంగి రాములు బొంత రాములు. మండల కుమార్. వల్లపు శ్రీనివాస్. ఏదునూరు వెంకన్న. బత్తుల రమేష్. ఆంగోత్ రాంజీ. గోపగాని రవి. బోడ సూరయ్య. దేవేందర్. కస్నా నాయక్ ఐలయ్య లింగయ్య. తదితరులు దీక్ష విరుంపజేసిన వారిలో ఉన్నారు.

# సకాలంలో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలి







## డ్రైడేన్ పరిశీలించిన సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డబోయిన శ్రీనివాస్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):శుక్రవారం హౌసింగ్ బోర్డ్ కాలనీ మరియు రామన్నపేట్ కాలనీ సబ్ సెంటర్ బిస్తాబజార్ యుపిఎస్సి మహబూబాబాద్ ను పర్యవేక్షించి న సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సకాలంలో గర్భిణీ స్త్రీలను నమోదు చేసి వారికి వైద్యాధికారి తో పరీక్షలు చేయించి టీకాలు వేయాలి ఆ తర్వాత గవర్నమెంట్ హాస్పిటల్ యందు పరీక్షలు నిర్వహించి ముందుగా డెలివరీ డేట్ ను తెలియజేయాలి గవర్నమెంట్ హాస్పిటల్ నందు నార్మల్ డెలివరీ అయ్యేట్లు చూడాలని కోరినారు అలాగే డెలివరీ అయిన తర్వాత శిశువుకు టీకాలను అందించాలని తెలిపినారు అలాగే మురికి గుంతలలో తిమోపాస్ బ్లీచింగ్ చల్లించడం జరిగింది. అలాగే ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉండాలని కోరినారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మమత అంగన్వాడి టీచర్ హేమ ఆశాలు జనని మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మానుకోట ఎమ్మెల్యే





ఇనుగుర్తి, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం గ్రామానికి చెందిన పెంతల రాంరెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మరణించడంతో అదేవిధంగా మండల కేంద్రంలో గుండెపోటుతో గుజ్జునూరి ఎల్లయ్య మరణించగా మరియు అనారోగ్యం కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాల్లం సాత్విక అనే యువతి మరణించిగా ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్,మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిలు వారి స్వగృహానికి వెళ్లి మృతుల చిత్ర పటాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.వారి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య,ఇనుగుర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి,భైరు అశోక్,కొట్టం రాము,వల్లంల మురళి,కొలిపాక నారాయణ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పంబాల కులవృత్తి జిల్లా అధ్యక్షుడిగా రౌతు హరికృష్ణ

## -రాష్ట్ర కార్యదర్శులుగా గడ్డం రాజయ్య

దుగ్గొండి అక్టోబర్ 25( మేజర్ న్యూస్): మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన రౌతు హరికృష్ణ తెలంగాణ పంబాల కులవృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన గడ్డం రాజయ్య తెలంగాణ పంబాల కుల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులయ్యారు. శుక్రవారం నూతనంగా ఈ పదవులకు ఎంపికైన రౌతు హరికృష్ణ గడ్డం రాజయ్య ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మమ్మల్ని గుర్తించి ఈఅరుదైన పదవులకు ఎంపిక చేసిన తెలంగాణ పంబాల కులవృత్తి రాష్ట్ర అధ్యక్షులు సుద్దాల కుమారస్వామి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల పాండు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల భూపాల్ రాజు, తెలంగాణ పంబాల కులవృత్తి రాష్ట్ర కోశాధికారి బత్తుల శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. మరుగున పడిన పంబాల కులవృత్తి కళాకారుల అభివృద్ధికి మావంతుగా అహర్నిశలుగా కృషి చేస్తామని, ఎస్సీ ఉప కులాల్లో



భాగంగా పంబాల కులస్తులందరికీ ఎస్సీ పంబాల కుల ధ్రువీకరణ వచ్చేంతవరకు పోరాడుతామని వారు హామీ ఇచ్చారు. తెలంగాణ పంబాల కులవృత్తి కళాకారుల సంఘం కట్టుబాట్లకు అనుగుణంగా పంబాల కులవృత్తి కళాకారుల అభివృద్ధికోసం సేవలు అందిస్తామని వారు అన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్



గూడూరు అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల పొనుగోడు గ్రామానికి చెందిన సంగెం ఉపేందర్ కుమారుడు సంగెం మణికంఠ,నీల రమేష్ కుమారుడు నీల అరుణ్ ఇటీవల కంబాలపల్లి గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందగా వారి కుటుంబాలను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపి వారిరువురి కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం చేసిన గూడూర్ మాజీ ఎంపీపీ సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్ ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కత్తి కృష్ణ మల్కాపురి చిరంజీవి ముదురు రాజాలు కర్రె రమేష్ నీల కుమారస్వామి రమేష్ గోపగాని యాదగిరి మండల మల్లేష్ హరి నాయక్ బండారి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలే నా సమస్యలు

### ప్రజలకు సేవ చేయడానికి పదవి అవసరం లేదు

### తాగునీటి సమస్య మరమ్మత్తు పనులు చేపట్టిన మాజీ సర్పంచ్ రవీందర్ రావు





పరకాల రూరల్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్: ప్రజాసేవ చేయడానికి పదవీ అవసరం లేదంటూ పదవి లేకపోయినా ప్రజల సమస్యలే నా సమస్యలు అంటూ నడి కూడ గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రావు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటికి పరిష్కార మార్గాలు చేపట్టడం జరుగుతున్నది.శుక్రవారంనడికూడమండలకేంద్రం లో 8వ వార్డు 9వవార్డులో ని పైపులైన్ డ్యామేజ్ వల్ల గ్రామ ప్రజలకు తీవ్ర త్రాగునీరు కొరత ఏర్పడడం జరిగింది.ప్రజలు ఇబ్బంది పరిస్థితిలో దృష్ట్యా సిడిఎఫ్ నిధుల నుండి పైప్ లైన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ చేతన్ కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సందీప్ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు మాజీ ఉపసర్పంచ్ కిన్నరమని గుడిసెల రంజిత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కేంద్రీయ విద్యాలయాల విద్యార్థుల సందర్శన






మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ పట్టణంలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కేంద్రీయ విద్యాలయము శుక్రవారం మహబూబాబాద్ కు చెందిన విద్యార్థులు సందర్శించారు. ఫ్రీ వోకేషనల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంలో భాగంగా ఈ సందర్శన జరిగింది. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థులు జంతుశాస్త్ర, వృక్షశాస్త్ర, భౌతిక శాస్త్ర మరియు రసాయన శాస్త్ర ప్రయోగశాలలు సందర్శించి వివిధ ప్రయోగాలను ప్రత్యక్షంగా అధ్యాపకుల ప్రయోగాల ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీవుల పరిణామ క్రమం మైక్రోస్కోపీ విధానాలు కణజాల వర్ధనము నందలి మౌలిక భావనలు నిత్యజీవితంలో భౌతిక శాస్త్రము పాత్ర వివిధ రకాల రసాయనిక ప్రయోగాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ కార్యక్రమ సమన్వయ కర్త డాక్టర్ వి సాంబశివరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసులు, ఐక్యూ ఎ సి కోఆర్డినేటర్ జూపూడి అనిల్ కుమార్ , అధ్యాపకులు డాక్టర్ మసూద్ అహ్మద్, డాక్టర్ ఏ.అన్నపూర్ణ, డాక్టర్ బి యం.వినోద్ కుమార్, డి రాజశేఖర్, డాక్టర్ బి హాతిరామ్, డాక్టర్ ఖాసీంషా, యం.సుమన్, యం వీరు, డాక్టర్ కే సుమలత, డాక్టర్ ఎన్ ప్రభావతి దేవి, డాక్టర్ పి ఉపేందర్, వి నాగరాజు, ఓ. ఉదయ్ కుమార్, ఆర్ పూజిత, డి ఎస్ రామన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి పరపతి సంఘం అధ్యక్షుడిగా గుల్లపల్లి రాజకుమార్ ఏకగ్రీవం




కాశీబుగ్గ 25 అక్టోబరు మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ భద్రకాళి పరపతి సంఘం కాశీబుగ్గ 21 వ వార్షికోత్సవం సర్వసభ్య సమావేశం గోవాలో గుల్లపల్లి రాజకుమార్ అధ్యక్షతన జరిగినది.సమావేశంలో గత రెండు సంవత్సరాలకి సంబంధించిన వార్షిక ఆదాయ నివేదికను సమర్పించారు అధ్యక్షుడు గుల్లపల్లి రాజకుమార్ మాట్లాడుతూ అందరి సహకారాలతో సంఘం అభివృద్ధి జరిగిందన్నారు తొందరలోనే సభ్యులందరికీ జనగాం లో ఉన్న సంఘం సంబంధించిన స్థలంలో విడివిడిగా ప్లాట్లు చేసి సభ్యులందరికీ ఇవ్వడానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా గత ఆరు రోజుల నుండి హైదరాబాదు నుండి ముంబైకి విమానంలో వెళ్లి అక్కడి నుండి గోవాకు నౌక యానం ద్వారా గోవాను సందర్శించి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా 20 వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో పరపతి సంఘానికి సభ్యులందరికీ స్థలం కొనుగోలు చేయడం శ్రీ భద్రకాళీ పరపతి సంఘం కార్యవర్గం పనితీరు అభినందియమని అన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులందరినీ శాలువతో ఘనంగా సత్కరించినారు. తదుపరి ఐదు సంవత్సరాల కాలపరిమితిగాను నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుల్లపల్లి రాజకుమార్, ప్రధాన కార్యదర్శిగా గోగి కార్ కిరణ్ కుమార్, కోశాధికారిగామాటేటి విద్యాసాగర్ , సహాయ కోశాధికారిగా సల్ల రాజేందర్. ఏకగ్రీవ ఎన్నికయ్యారు.మరియు సంఘ సభ్యులు అందరూ ఇంత మంచి టూర్కు తీసుకెళ్లినందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో ధూపం సంపత్ కుమార్, గోరంట్ల మనోహర్,సిద్దుజు శ్రీనివాస్, ఇప్పలపల్లి శివాజీ, గుత్తికొండ నవీన్, దయ్యాల ప్రభాకర్, బండారి శ్రీనివాస్, గుర్రపు సత్యనారాయణ, గొల్లపల్లి సాంబశివుడు,తేలి పున్నమి చందర్, ములుక సురేష్, కానుగంటి ప్రభాకర్, కందగట్ల రాజు, కార్యవర్గ సభ్యులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షునిగా మౌటం సంపత్

**- ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు**

**- కమలాపూర్ జెపసి చైర్మన్ గా తెలంగాణ ఉద్యమంతో ప్రత్యేక గుర్తింపు**

**- ఈటల రాజేందర్ అనుచరుడిగా చెరగని ముద్ర**



కమలాపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య :- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కమలాపూర్ మండల అధ్యక్షుడిగా ఉద్యమకారుడు మౌటం (జేఏసీ) సంపత్ ను రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ నియమించారు. ఈ మేరకు శు క్రవారం సంపత్ కి నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో వీరోచిత పోరాటాలు నిర్వహించిన నేపథ్యంలో సంపత్ ను ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షునిగా నియమించినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్ మోకిడ ప్రసాద్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మరో ఉద్యమానికి నాంది పలకాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని ప్రజా ప్రభుత్వం పేరుతో ప్రజల కళ్ళకు గంతలు కడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు మండలంలో ఉన్న ఉద్యమకారుల ఏకతాటి పైకి తీసుకువచ్చి పోరాటం నిర్వహిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారుడు పార్టీలను పక్కకు పెట్టి ఉద్యమకారుల హామీని నెరవేర్చుకునేందుకు ఈ ఉద్యమంలో పాల్గొనాలని కోరారు. రానున్న రోజుల్లో గ్రామాల వారీగా కూడా కమిటీల నియామకం రాష్ట్ర,జిల్లా నాయకత్వం సూచన మేరకు ఉంటుందన్నారు.

**మౌటం సంపత్ ఉద్యమ ప్రస్థానం**

తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష కి ముందు మౌటం సంపత్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంలో పనిచేస్తూ విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. తెలంగాణ ఉద్యమం తీవ్రతరం అవుతున్న తరుణంలో కమలాపూర్ జేఏసీ చైర్మన్ గా ఎన్నికై విద్యార్థి సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. తెలంగాణ వచ్చుడో - నేను సచ్చుడో అంటూ నినదిస్తూ కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రస్తుత ఎమ్మార్వో కార్యాలయం వద్ద గల వాటర్ ట్యాంక్ ఎక్కి సంచలనం సృష్టించారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రచ్చబండ కార్యక్రమాన్ని అడ్డుకునే క్రమంలో పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. పోలీసుల లాఠీ ఛార్జ్ లో సంపత్ కి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో అప్పటి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పోలీసుల లాఠీ ఛార్జ్ ను ఖండిస్తూ సంపత్ కు అండగా నిలిచారు. సంపత్ ఉద్యమ స్ఫూర్తి గమనించిన ఈటల రాజేందర్ మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని ప్రోత్సహించారు. ఈటల రాజేందర్ తో కలసి ఉప్పల్ రైల్ రోకో లో వందలాది మంది విద్యార్థులతో పాల్గొన్నారు. ఇలా మండలంలో జేఏసీ చైర్మన్ గా ఉద్యమాలను ముందుండి నడిపించారు. మౌటం సంపత్ నియామకం పట్ల మండల మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామాలలో దళారులు పత్తి కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**అన్నదాతలు మార్కెట్ యార్డులోనే పండించిన పంటలు అమ్ముకోవాలి**

**పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి**



పరకాల రూరల్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్: పరకాల డివిజన్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో చిల్లర వ్యాపారస్తులు మధ్య దళారులు రైతుల వద్ద ఆనధికారంగా కొనుగోలు చేపడితే కఠిన చర్యలు తప్పవని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఇతర జిల్లాల నుండి వచ్చే చిల్లర వ్యాపారస్తులు ట్రాలీలు,ఎలక్ట్రికల్ కాంటాలతో గ్రామాలు తిరుగుతూ పత్తి కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మార్కెట్ సిబ్బందిని గ్రామాలలో తనిఖీలు చేస్తూ నిర్వహిస్తామన్నారు. స్థానిక మార్కెట్ కు చెందిన అడ్తీదారులు, ఇతర చిల్లర వ్యాపారస్తులు కానీ ఇలాంటి కొనుగోలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు పండించిన పత్తిని పరకాల మార్కెట్ యార్డ్ కు తీసుకువచ్చి తగిన రేటుకి విక్రయించుకోవాలని అన్నదాతలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో దొంగ చాటున దళారులు పత్తి కొనుగోలు చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## భాగ్య కు ఆర్థిక సాయం అందించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్

**మరికొంత మంది దాతలు ముందుకు రావాలి**

**- ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్**



గూడూరు అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలం కేంద్రానికి చెందిన దయ్యాల భాగ్య అంతర్జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికై ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ ను సంప్రదించగా కాంబోడియాలో నిర్వహించే త్రో బాల్ పోటీల్లో పాల్గొనడానికి బెస్ట్ ఫ్రెండ్స్ త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ దాతల సహకారంతో 32వేల రూపాయలను చెక్ రూపంలో భాగ్య కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి గూడూరు మండల విద్యాశాఖ అధికారి జంజర్ల రవికుమార్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భాగ్యకి ఉన్నత చదువుల కోసం తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని, తగిన సలహాలు సూచనలు ఇస్తూ ఈ ఈ సహాయాన్ని అందించిన ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ భాగ్యకి మరికొంతమంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని కోరారు.భవిష్యత్తులో అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. అనంతరం భాగ్య మాట్లాడుతూ ఈ సహాయాన్ని అందించిన బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్ ఫౌండేషన్ సభ్యులు గూడూరు మండల ఐ జే యు యూనియన్ అధ్యక్షులు గుర్రపు యాకాంబ్రం, పెండ్యాల కృష్ణ ,సోమ రవి, జన్ను రాజమౌళి ,సుమన్ టీవీ ఇన్చార్జి వెంకటేష్ , గంగారాం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాదగిరి,%ూదీచీ% నర్సంపేట ఇన్చార్జి బుర్ర వేణు,అశోక్, శ్రీధర్, ఇమ్రాన్, గెల్లె సాంబ మూర్తి, సొనబోయిన రవి చంద్ర, కొలువుల రాము,పొనుక విజయ్,తోగరు కమలాకర్ రెడ్డి లతో పాటు తల్లి తండ్రులు కొమురమ్మ కొమురయ్య లు పాల్గొన్నారు.

## నడికుడలో అయోడిన్ లోపాల పై అవగాహన సదస్సు





**నడికుడ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సిరికొండ అనూహ్య.**

పరకాల రూరల్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్:నడికూడ మండల కేంద్రంలో డిఎంహెచ్ ఓ డా.లలిత దేవి , మండల మెడికల్ ఆఫీసర్ డా. స్వాతి ఆదేశాల మేరకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ (సబ్ సెంటర్)లో నడికూడ మెడికల్ ఆఫీసర్ డా.సిరికొండ అనూహ్య ఆధ్వర్యంలో అయోడిన్ లోపాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అనూహ్య మాట్లాడుతూ ఉప్పులో అయోడిన్ శాతం ఎంత ఉందో పరీక్ష చేశామని,రోజుకు ప్రతి మానవునికి వయస్సుకు తగినంత కన్న ఎక్కువైన, తక్కువైన వారికి రాబోవు అనారోగ్య ఇబ్బందుల గురించి ప్రజలకు వివరించారు.అయోడిన్ లోపము వలన వచ్చు స్థితిని హైపో థైరాయిడిజం అంటారు. హైపో థైరాయిడిజంతో బాధపడే స్త్రీలు ముఖ్యముగా బరువు పెరగడం, చర్మం పొడిబారడం, జుట్టు రాలటం, ఋతు క్రమం తప్పటం, గర్భం ధరించలేకపోవటం, చురుకుగా పనిచేయలేకపోవటం లాంటి సమస్యలకు గురి అవుతారు. బుద్ధి మాంద్యం గల సంతానం పుట్టే అవకాశం ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ విద్యాసాగర్, ఆశ వర్కర్లు సునీత,శారద గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నడికూడ మండల వనరుల కేంద్రం కార్యాలయం ప్రారంభం



**ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో శ్రీనివాస్**

పరకాల రూరల్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్: నడికుడ మండల వనరుల కేంద్రాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల లోని ఒక గదిలో మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల వనరుల కేంద్ర కార్యాలయాన్నిప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ మండల డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ సంఘాల బాద్యులు అచ్చ సుదర్శన్, సతీష్, రాజేందర్ బాబు, అశోక్, బిక్షపతి, రావుల రమేశ్, దాసరి శ్రవణ్ తదితరులు మరియు ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు, నడికూడ మండలాన్ని రాష్ట్ర స్థాయిలో విద్యాభివృద్ధి, ప్రగతి పథంలో ముందు ఉండే విధంగా కృషి చేస్తామని మండల విద్యాశాఖాధికారి తెలిపారు .

## వినతిపత్రం అందజేత



కురవి అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండల%శీ% అయ్యగారి పెల్లి గ్రామ శివారులో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయాలని ఏఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలుగు శ్రావణ్ మేక వెంకటేష్ సాయి పోలేపాక వెంకన్నలు శుక్రవారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ కు వినతి పత్రం అందజేశారు.

## సిద్దయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

### అండగా నిలిచిన పద్మశాలి కులస్తులు



కమలాపూర్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన చేరాల సిద్దయ్య కుటుంబానికి పద్మశాలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి కులస్తులు ఆర్థిక సాయం అందజేశారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం చేరాల సిద్దయ్యది. చేనేత వృత్తితో మూడేళ్లుగా బ్యాంకులో దాచుకున్న 40 వేల రూపాయలను ఇటీవల డ్రా చేసుకొని ఇంటికి వెళుతున్న క్రమములో దొంగలు డబ్బులు కాజేశారు. కష్టపడి దాచుకున్న డబ్బులు దొంగల పాలవడంతో మనస్థాపానికి లోనైన సిద్దయ్య బాధపడుతుండగా తెలుసుకున్న కమలాపూర్ పద్మశాలి పట్టణ కమిటీ ఆర్థిక సాయానికి ముందుకు వచ్చి పద్మశాలి కులస్తుల సహకారంతో శుక్రవారం రోజున 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, పట్టణ పద్మశాలి ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, మెందు రమేష్, పులికంటి ప్రభాకర్, వెల్ది రాము,ఆడెపు శ్రీకాంత్, పాల్గొన్నారు.

## కార్బన్ స్పోర్ట్స్ కేంద్రాన్ని ప్రారంభించిన దాస్యం

### శరీర దృఢత్వానికి క్రీడలు దోహద పడతాయి

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హన్మకొండ ప్రతినిధి, అక్టోబర్ 24, మేజర్ న్యూస్ సూర్య:క్రీడలతో మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వాం చేకూరుతాయని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రామారం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్బన్ స్పోర్ట్స్ కేంద్రాన్ని శుక్రవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి యాంత్రిక జీవన శైలిలో క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. శారీరక శ్రమ తగ్గుతున్న క్రమంలో క్రీడా కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు.స్పోర్ట్స్ క్లబ్ లు ఆట విడుపుగా, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతాయి, మనిషి జీవితంలో వ్యాయామము ఒక భాగం కావాలని సూచించారు. ఆటలు, వ్యాయామం చేసే వారు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్బన్ స్పోర్ట్స్ సెంటర్ ను ఏర్పాటు చేసిన ప్రణయ్ ను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు చుంచు కృష్ణ, కాటాపూర్ రాజు, అరవింద్, రాజేష్, జే కే చారి పాల్గొన్నారు.

## పోలీస్ ఇమేజ్‌వేసుకునే

# యూనిఫామ్ లో ప్రతిబింబించాలి








**-కమ్యూనిటీ, ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని అమలు పరచాలి**

**-రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ పై నిఘా ఉంచాలి**

**-గంజాయి,గుట్కా,గుడుంబా గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలి**

**-డయల్ 100 కు సత్వరమే స్పందించాలి**

**-ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి**

**-బ్లూకోట్స్,పెట్రోకార్ నిరంతరం గస్తీ నిర్వహించాలి**

**-కురవి పోలిస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**

**-ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్**

కురవి అక్టోబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): పోలిస్ గౌరవం వేసుకునే యూనిఫాం లో లోనే ప్రతిబింబించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు.శుక్రవారం కురవి పోలిస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించినఅనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.కురవి పోలీస్ స్టేషన్ ఆహ్లాద్దకరంగా, ప్రశాంతం గా పచ్చని చెట్లతో నిండి ఉందని ఎస్పీ అన్నారు.పోలీస్ స్టేషన్లో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య ను పరిష్కరించేటట్లు చూడాలని ఆయన అన్నారు.బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24X7 గస్తీనిర్వహిం చేటట్లు ఆయా ఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను, సిబ్బంది యూనిఫామ్,నీట్ టర్న్ అవుట్, రిసెప్షన్, స్టేషన్ రైటర్,టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్ తదితర ప్రదేశాలను ఆయన పరిశీలించారు.స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్ బుక్, డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్, బీట్ డ్యూటీ బుక్స్, సస్పెక్ట్ చెక్ రిజిస్టర్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్, ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్సను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడరు. పోలీసులు నిర్వహించే విధుల గురించి అడిగి తెలుసుకుని, సిబ్బంది సమస్యల గురించి అడిగి వెంటనే వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్ నందు ఫైవ్ ఎస్ ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళాసిబ్బంది రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24X7 గస్తీ నిర్వహించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి, గుట్కా గుడుంబా సరఫరా,గ్యాంబ్లింగ్ పై నిఘా ఉంచాలని అన్నారు. సిసిటిఎన్ ఎస్ అప్లికేషన్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. కమ్యూనిటీ, ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, రూరల్ సీఐ సర్వయ్య, కురవి ఎస్సై సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా సిపిఎం 9 వ మహా సభ నిర్వహణ



గార్ల అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య )మండల కేంద్రము లోని వర్తక సంఘం భవనంలో సిపిఎం మండల 9వ మహసభ శుక్రవారం సీతారాం ఏచూరి నగర్ లోని సూర్నపు సావిత్రమ్మ ప్రాంగణంలో రాజారావు సత్యవతి ఇమ్మిడి గోవింద్ లు అధ్యక్ష్య వర్గంగా వ్యవహరించిన ఈ మహసభ లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ లు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదంపై తీవ్ర స్దాయిలో మండి పడ్డారు.వామపక్షాలు వత్తిడితో ఉపాధి హామీ చట్టం అహార భద్రత,పోడు సాగు దారులకు హక్కు చట్టం సమాచార హక్కు చట్టాలు వచ్చాయని చెప్పారు. అచరణ సాధ్యం కానీ హమీలతో అధికారంలోకి వచ్చి పెన్షన్ 4 వేల పెన్షన్ లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగాలు రైతుబంధు తదితర హమీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలు చేస్తామన్నారు.బిజెపి ని నిరోధించకుంటే ప్రజాస్వామ్యం ఉండదని బిజెపిని నిలువరించేందుకు అన్ని పార్టీల ను కలుపుకుని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ముందు గా మహసభ ప్రాంగణంలో సీతారాం ఏచూరి పుచ్చలపల్లి సుందరయ్య బుద్దాదేవ్ భట్టాచార్య మల్లు స్వరాజ్యం దేవుల పల్లి యాకయ్య గుగులోత్ ధర్మా చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

పార్టీ జెండా ను సినియర్ నాయకులు అంబటి వీరాస్వామి ఎగురవేశారు. పట్టణ పురవీధులలో ఎర్ర జెండాలను చేత పట్టుకొని భారీ ప్రదర్శ నిర్వహించారు.ఈ మహసభ లో జిల్లా నాయకులు శెట్టి వెంకన్న రాజు వీరన్న కవిత హరిఅశోక్ కుమార్ కుంట ఉపేందర్ సైదులు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సినియర్ నాయకులు నరసింహారావు ఈశ్వర్ లింగం వెంకటేశ్వర్లు రమణ మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఫ్యాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో వ్యవసాయ సదస్సు

**ఫ్యాక్ట్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రజలకు దోమతెరలు పంపిణీ**

**రైతులకు,ఎరువు,పురుగు మందులపై అవగాహన**

**కల్పించిన కృషి విజ్ఞాన కేంద్రంశాస్త్రవేత్త మాలతి**




కొత్తగూడ, అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ (సూర్య) ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం విధానం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏజెన్సీ ప్రాంతంలో మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్ ప్రొఫెటర్ పబ్బ శ్రీనివాస్ ఓటాయి వారి ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కృషి కేంద్రం శాస్త్రవేత్త మాలతి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మంచి సారవంతమైన భూములు ఉన్నాయని అధిక మొత్తంలో ఫెర్టిలైజర్స్ కెమికల్స్ వాడి భూసారాన్ని తగ్గించొద్దని సూచించారు.విత్తన ఉత్పత్తి సంస్థలనుండిఆధారపడకుండారైతునుండేరైతుఅందిపుచ్చుకోవడం ద్వారా ఇబ్బందులు తలెత్తవని అన్నారు. సారవంతమైన నేలకు తయారు చేసుకోవడం కోసం పెసర జీలుగు జనుము వేసి దమ్ము చేయడం ద్వారా వరి మంచి దిగుబడి వస్తుందని అన్నారు.భూసారాన్ని పెంచేందుకు భూములను గడితో కాల్చవద్దని, భూములను రక్షించాలని అన్నారు.సైంటిస్ట్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ యూరియా అధిక మొత్తంలో వాడొద్దని సూచించారు. ఒక ఎకరాకు రెండు బస్తాల కంటే ఎక్కువ వాడొద్దని అన్నారు.ఫ్యాక్ట్ జోనల్ మేనేజర్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ కంపెనీ ఆధ్వర్యంలో సమాజసేవలో ఎప్పుడు ముందుంటుందని అన్నారు. ఏజెన్సీ ప్రజలకు 250 దోమ తెరలు పంపిణీ చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ వ్యవసాయ సదస్సు కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జక్కుల ఉదయ్, సెల్ఫ్ ఆఫీసర్ విష్ణు వర్ధన్, ఎఈఓ వినోద్,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజంలోని అసమానతలు వివక్షకు

# వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలి




**పిడిఎస్యూ 50 ఏళ్ల పోరాట స్ఫూర్తి సభలో ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే, ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ**



హనుమకొండ , అక్టోబర్ 25, మేజర్ న్యూస్ సమాజంలో అసమానతలు, వివక్షతలకు వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని కేయూ ప్రొఫెసర్ కాత్యాయనీ విద్మహే, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 ఏళ్ల పోరాట స్ఫూర్తి సభ పిడిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మోగిలి వెంకట్ రెడ్డి అధ్యక్షతన యూనివర్సిటీ ఆర్ట్స్ సైన్స్ సైన్స్ కళాశాల ఆడిటోరియం గ్రౌండ్స్ లో నిర్వహించారు. ముందుగా హనుమకొండలోని ప్రొఫెసర్ జయశంకర్ ఏకశిలా పార్కు నుండి వేలాదిమంది విద్యార్థులతో విద్యార్థుల స్ఫూర్తి ప్రదర్శన కాళోజి జంక్షన్, అమరవీరుల జంక్షన్, సుబేదారి మీదుగా నిర్వహించారు. అనంతరం జరిగిన పిడిఎస్ 50 ఏళ్ల పోరాట స్ఫూర్తి సభలో ప్రధాన వక్తలుగా హాజరైన ప్రొఫెసర్. కాత్యాయని విద్మహే, ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం 70 వ దశకంలో స్వేచ్ఛ ప్రజాస్వామ్యం సమానత్వం కోసం ప్రపంచ వ్యాప్తంగా పోరాడుతున్న విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తితో 1974లో ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జార్జిరెడ్డి జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ల నాయకత్వంలో ఏర్పడి దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్వహించి ఎన్నో విజయాలు సాధించిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకించి ప్రభుత్వాలను గద్దె దింపిన చరిత్ర రాష్ట్రంలో పిడిఎస్ యూ కు మాత్రమే ఉందని అన్నారు. పేద, దళిత, గిరిజన వెనుకబడిన, అణగారిన వర్గాల విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్షిప్స్ పెంపు కొరకు రాజీలేని పోరాటాలు నిర్మించి విద్యార్థుల హక్కులను సాధించిన ఘనత పిడిఎస్సి సంఘానికి ఉందని తెలిపారు. సమాజంలో ఉన్నటువంటి కుల వివక్ష, అంటరానితనం, మహిళలపై అత్యాచారాలు, దాడులకు వ్యతిరేకంగా ప్రాణాలను ఎదురొడ్డి నిలబడ్డ సంస్థ పి డి ఎస్ యు. కుల నిర్మూలన జరగాలని విస్తృతంగా సమాజంలో ప్రేమ పెళ్లిళ్లను ప్రోత్సహించిందని ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న వారిపై అగ్రవర్ణాల దాడులకు వ్యతిరేకంగా వారికి అండగా నిలిచిన సంస్థగా పిడిఎస్ యూ కు ఉందని పేర్కొన్నారు. సమాజంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను తయారుచేసిన బ్రాహ్మణీయ హిందూ మనువాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా భావజాల పోరాటాలను కొనసాగించిందని, సమాజంలో అంతరాలు తొలగి పోవాలంటే మనుషులందరికి ఒకే రకమైన సమానమైన శాస్త్రీయ విద్యా విధానం కావాలని పిడిఎస్ యూ తన లక్ష్యంగా ఎంచుకొని గత 50 ఏళ్లుగా పని చేస్తున్నదని అన్నారు. పి డి ఎస్ యు తన పరిణామ క్రమంలో ఎన్నో రాజ్య నిర్బంధాలకు గురికావడమే కాకుండా విలువైన ప్రాణ త్యాగాలు చేసి విద్యార్థి అమరవీరులు కలిగిన సంస్థగా పి డి ఎస్ యు తన చరిత్రను రక్తాక్షరాలతో లిఖించుకున్న మహోజ్వల చరిత్ర పిడిఎస్ యూ కు ఉందని వారు తెలిపారు. అదేవిధంగా ప్రొఫెసర్. సిహెచ్. దినేష్ కుమార్ సభలో మాట్లాడుతూ విద్యారంగంలో ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు దేశంలో అమలు చేయడం వలన విద్యార్థులకు సామాజిక స్పృహ లేకుండా పోతున్నదని కార్పోరేట్ విద్యావ్యవస్థ పెరిగి కేవలం విద్యార్థులు బహుళ జాతి సంస్థలకు సేవకులుగా మారి పనిచేస్తున్నారని అన్నారు విద్యలో సామాజిక అంశాల తొలగింపు వల్ల సమాజం సంక్షోభంలోకి కూరుకుపోతున్నదని కుటుంబంలో లేదా వ్యక్తిగత జీవితంలో ఏవైనా సమస్యలు ఏర్పడితే వాటిని ధైర్యంగా ఎదుర్కొనలేక కనీసం మనిషి వేరొక మనిషితో తన సమస్యలను చర్చించుకోలేని దుస్థితికి నెట్టబడి ఆత్మహత్యలకు పాల్పడుతున్న దీనమైన స్థితి నేడు సమాజంలో నెలకొని ఉందని ఈ రకమైన సామాజిక సమస్యలకు పరిష్కారం చూపే విధంగా పిడిఎస్యు విద్యార్థులను సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు ప్రపంచ చరిత్రలో విద్యార్థులు భాగస్వామ్యమైనటువంటి ఏ పోరాటమైనా విజయం సాధించి తీరుతుందని గతంలో అనేక విద్యార్థి పోరాటాలు దాన్ని రుజువు చేశాయని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా విద్యార్థుల పాత్ర మరువలేనిది అన్నారు. సభలో పిడిఎస్ యూ జాతీయ కన్వీనర్ ఎం. రామకృష్ణ, ఐఎఫ్టీయూ జాతీయ అధ్యక్షులు ఆరెల్లి కృష్ణ, ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మోగిలి ప్రతాపరెడ్డి, పిడిఎస్ యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నున్న అప్పారావు, పిడిఎస్ యూ జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఈడంపాక విజయ కన్నా, పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సాంబ, పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు ఏం. సరళ, పిడిఎస్యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, గణేష్, సైదులు, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు సుమన్, పిడిఎస్ యూ వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అర్జున్, మిశ్రిన్ సుల్తానా, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ రంజిత్, వంశీ కాకతీయ యూనివర్సిటీ యూనివర్సిటీ కార్యదర్శి మరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం-బాట




పెద్ద వంగర అక్టోబర్ 25సూర్య మేజర్ న్యూస్పెద్ద వంగర మండలంలోని వడ్డే కొత్తపల్లి గ్రామానికి సంబంధించిన బత్తల తండా ఫీడర్లో పొలం బాట కార్యక్రమం వ్యవసాయానికి మెరుగైన కరెంటు సప్లై చేయాలని తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ శాఖ రైతు పొలంబాట ప్రోగ్రాం చేపట్టింది క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కరెంట్ ఆఫీసర్లు గ్రామాలకు వెళ్తున్నారు ముఖ్యంగా వ్యవసాయ శాఖ లైన్లను సంబంధించిన అంశాలపై ఫోకస్ చేయనున్నారు.వ్యవసాయ లైన్లు లూజు ఉండడం, కిందకు వేలాడ పోలు వంగిపోవడం ,ట్రాన్స్ఫారం వద్ద ఎర్తింగ్ సమస్య ఫ్యూజులు సరిగ్గా లేకపోవడం లోగో ఇలాంటి సమస్యలు ప్రధానమైనవి ఈ సమస్యలను సరిదిద్ది అగ్రికల్చర్ కు నాణ్యమైన కరెంటు సప్లై చేయడంపై నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ దృష్టి పెట్టింది సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తొర్రూరు డి ఈ మధుసూదన్ రావు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏఈ పెద్ద వంగర లైన్ ఇన్స్పెక్టర్ మనోహర్ ,ఏఎల్ఎం వెంకన్న, లైన్మెన్ చారి ,సిబ్బంది హరీష్ ,లింగమల్లు ,అశోక్ రైతులు పాల్గొన్నారు

## సామాన్య కార్యకర్తకు చేయూత

**వాక్ ఫౌండేషన్ ద్వారా**

**పేద బిజెపి కార్యకర్తకు ఆర్థిక సాయం**



వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఓ పేద పార్టీ కార్యకర్తకు వాక్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేశారు. చార్ బౌలీలో నివసిస్తున్న గంజి శ్రీధర్ అనే పేద భారతీయ జనతా పార్టీ కార్యకర్త గత నెల రైలు ప్రమాదంలో కాలు విరిగి శస్త్ర చికిత్స జరిగింది. నిరుపేద అయిన కార్యకర్తకు వ్యాక్ ఫౌండేషన్ ద్వారా మందుల కోసమై కుటుంబ ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని తెలుసుకొని వాక్ ఫౌండేషన్ ద్వారా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఎన్మిది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన సమైక్య వ్యాక్ ఫౌండేషన్ ద్వారా సుమారు ఏడువందల పై చిలుక కుటుంబాలకు నెలకు పది కిలోల బియ్యం, పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరుగుతుంది. తల్లిదండ్రి కోల్పోయిన అనాధ పిల్లల చదువుల ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోవింద సింగ్, ఇరవైఆరవ డివిజన్ అధ్యక్షుడు అకినసాగర్, 99వ బూతు అధ్యక్షుడు రామ నాగార్జున, 136వ బూత్ అధ్యక్షుడు వంగ సంతోష్, బిజెపి కార్యకర్తలు సాయి, గోపు రాజేష్ ,యువమోర్చా డివిజన్ అధ్యక్షులు పవన్ లడ్డు, గంజి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నెల 30న పౌర హక్కుల రోజును జరపాలి

### తహసిల్దార్ కు వినతి పత్రం

### కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్




పరకాల రూరల్ అక్టోబర్ 25 మేజర్ న్యూస్:ప్రతి నెల 30 న పౌరహక్కుల రోజుని జరపాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పరకాల పట్టణ కార్యదర్శి అంబాల రవీందర్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంద సంపత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్రంలో, దేశంలో ప్రభుత్వా ఏర్పడ్డ నాటినుండి ఎస్సీ ఎస్టీలపై అనేక రకాల వివక్షత రూపాలు కొనసాగుతూనే ఉన్నాయి.అని ప్రభుత్వాలు అధికారులు జరుగుతున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న భారత రాజ్యాంగం పట్ల పౌరుని యొక్క హక్కుల పట్ల అవగాహన లేకపోవడం వల్ల కులాల పేరుతో, మతాల పేరుతో ఒక మనిషిని ఒక మనిషి విమర్శించే పరిస్థితులు కులం పేరుతో దాడులు కులం పేరుతో గ్రామ బహిష్కరణలు ప్రేమ వివాహాలు చేసుకుంటే కులం తక్కువ వాడని హత్యలు దళిత మహిళలపై అత్యాచారాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి కావున భారత రాజ్యాంగంలోని 14వ అధికరణ ప్రకారం అందరు సమానులే అన్న ఆలోచనలు తీసుకురావాలి ప్రతినెల సివిల్ రైట్ రోజును, పౌరహక్కుల దినాన్ని రెవెన్యూ అధికారుల సమక్షంలో జరగకపోవడం గ్రామాలలో ఉన్న ప్రజలు అందరు సమాన మే అనే భావన లేకపోవడం వల్ల ఎక్కువ తక్కువ అనే పేరుతో ఇంకా అనేక రాజకీయ ప్రలోభాలకు గురి అయ్యి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని అవమానపరచుకునే పరిస్థితిలు ఎదురవుతున్నాయి కాబట్టి పరకాల టౌన్ పరకాల మండల లోని గ్రామాలలో ప్రతినెల 30న అధికారికంగా అధికారులే జరపాల్సిన అవసరం ఉన్న జరపక లేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు జరుగుతున్నాయని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా 75 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో ఇలాంటివి జరుగుతున్న అధికారులు మనిషి మనిషిని సమానంగా చూసే పరిస్థితులను ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్ ,పట్టణ , అధ్యక్షులు దోర్నాల కుమార్ తదితరులు పాల్గొన్నారు..

దేశ,రాష్ట్ర ప్రజల క్షేమం కోసం ఉపవాస ప్రార్ధనలు

## ఘనంగా ముగిసిన 50 రోజుల ఉపవాస ప్రార్ధనలు

### కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్

### మినిస్ట్రీస్ పాస్టర్ సాల్మన్ రాజ్ రజిత



వర్ధన్నపేట,25అక్టోబర్(మేజర్ న్యూస్ సూర్య): భారతదేశం,దేశ పౌరులు,తెలంగాణ రాష్ట్ర ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరుతూ యాభై రోజుల ఉపవాస ప్రార్ధనలు చేపట్టినట్లు కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ పాస్టర్ సాల్మన్ రాజ్ రజిత తెలిపారు. వర్ధన్నపేట పట్టణంలోని కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాభై రోజుల ఉపవాస ప్రార్ధనల ముగింపు సభలో పాస్టర్ సాల్మన్ రాజ్ రజిత దంపతులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ సందర్భంగా పాస్టర్ సాల్మన్ రాజ్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కొరకు ఉపవాస ప్రార్ధనలు చేయడంతోపాటు,దేశ ప్రజల సంక్షేమం కోసం ఏసుక్రీస్తు ఆశీర్వాదం పొందాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి కల్వరి గాస్పల్ హీలింగ్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో యాభై రోజుల పాటు ప్రపంచ శాంతి కొరకు ఉపవాస ప్రార్ధనలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు జోసఫ్ ప్రభాకర్,ఆనంద్ రాజ్,సుధాకర్,రమేష్ కేరి, వినయ్,రాకేష్ పాల్, సంఘ పెద్దలు,పరిచారకులు, క్రైస్తవులు పాల్గొన్నారు. మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్,నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గుండంపల్లిలో మంత్రి పర్యటన



### దేవాలయ అభివృద్ధికి నిధులు కావాలని

### మంత్రిని కోరిన ఆలయ కమిటీ

### శివాలయంలో పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క

కొత్తగూడ అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ (సూర్య)శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం గుండంపల్లి లో పండిట్ భాను ప్రసాద్ శాస్త్రి వేదమంత్రాల మంత్రోత్సరణ వారి దివ్య కరకరములచే పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి దర్శనం పొందిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు కాకతీయుల నాటి 12వ శతాబ్దంలో నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర స్వామి శివాలయం శిథిలవస్థలో ఉంది మహాశివరాత్రి రోజున స్వామివారికి అభిషేకాలు నిర్వహించి కళ్యాణ ఘట్టం నిర్వహిస్తారు పర్వదిన సందర్భంగా చుట్టూ నలుమూలల గుండంపల్లి, తిమ్మాపురం, కోనాపురం, ఓటాయి , పొగుళ్ల పల్లి, ఎదుల్లపల్లి రాంపూర్ కొత్తగూడ, మేడపల్లి, అశోకనగర్ నర్సంపేట వరంగల్ పలు పట్టణ గ్రామాల నుండి ఇక్కడ భక్తులు పోటెత్తుతారు భక్తులకు మౌలికమైన వసతులు ఆలయ అభివృద్ధి పనులకు ప్రత్యేక నిధులు కావాలని మంత్రి డాక్టర్ సీతక్కకు వినతి పత్రం అందజేసిన గుండంపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ కమిటీ ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

### పెట్టుబడిదారుల కోసమే మోడీ

### నోట జమిలీ ఎన్నికల పాట

### భవిష్యత్తు కమ్యూనిస్టులదే

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు




మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ : సిపిఐ ఆవిర్భవించి వందేళ్ళు పూర్తి కావస్తున్న సందర్భంగా పార్టీ శతజయంతి ఉత్సవాలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కోరారు. శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం వరిపెల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా దేశంలో గ్రామ, గ్రామాన, వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వంద సంవత్సరాల ఘన చరిత్ర గలగిన పార్టీ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటే అన్నారు. దేశంలో వంద సంవత్సరాల నుండి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని పేద ప్రజల కోసం పోరాడుతుందన్నారు. పెట్టుబడిదారీలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేపట్టిన పార్టీ సిపిఐ మాత్రమే నని అన్నారు. రానున్న రోజులు కమ్యూనిస్టులదే భవిష్యత్తు అన్నారు. వెనిజులా, శ్రీలంకలో మాదిరిగా భారతదేశంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం తథ్యమని చెప్పారు. దేశంలో జమిలి ఎన్నికల మాట వినిపిస్తుందని, ఇది కేవలం పెట్టుబడిదారుల కోసమే ప్రధాని మోడీ జమిలి ఎన్నికలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. కానీ దేశంలో ఇది సాధ్యం కాదు అన్నారు. రాష్ట్రాల హక్కులను హరించడానికి దేశంలో బిజెపి పార్టీ ఒకటే ఉండాలని ఎంత ప్రయత్నం చేసినా రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో బిజెపికి కొంత బుద్ధి చెప్పారని, రానున్న కాలంలో తగిన బుద్ధి చెపుతారని, హర్యానా ఎన్నికల్లో కేవలం 0.5 శాతం ఓట్లతోనే బిజెపి అధికారంలోకి వచ్చిందని, అది బిజెపి గెలుపు కాదని అన్నారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసి ప్రజల కోసం పని చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సత్తా చాటాలని కార్యకర్తల్లో జోష్ నింపారు. ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టుల వైపు ప్రజలు ఉన్నారని, స్థానిక సంస్థల్లో సిపిఐ అభ్యర్థులకు అవకాశం ఇచ్చేందుకు ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, వరిపెల్లి వెంకన్న, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండా సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రవణ్, మేక వీరన్న, కేదాసు రమేష్, ఎండి మహమూద్, ఆబోతు అశోక్, జలగం ప్రవీణ్, వంకాయలపాటి చిరంజీవి, బైస స్వామి, జంపాల వెంకన్న, సారిక శ్రీనివాస్, మాలోతు రవీందర్, బాలకృష్ణ, బందు మహేందర్, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గద్దె వెంకటేశ్వర్లు అకాల మరణం బాధాకరం



### పార్థివదేహానికీ పూలమాల వేసి ఘన

### నివాళులు అర్పించిన

### ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర్ల బజార్ చెందిన గద్దె వెంకటేశ్వర్లు గుండెపోటుతో అకాల మరణం చెందడంతో శుక్రవారం అతని యొక్క పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అనంతరం వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి యొక్క కుటుంబానికి అండదండగా నిలుస్తామని భరోసా ఇచ్చారుఈ యొక్క కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య అలాగే జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్ జిల్లా నాయకులు ఎడ్ల రమేష్ వెంకటేశ్వర్ల బజార్ మాజీ కౌన్సిలర్ చెల్లమల్ల నారాయణ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తుంది

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 8 వేల కోట్ల స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ధర్నా
### మహబూబాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి
### ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినర్, కో కన్వీనర్ పట్ల మధు - గుగులోతు సూర్య ప్రకాష్






మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్(సూర్య):ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహబూబాబాద్ మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,ఎమ్మార్వో కార్యాలయం ముందు బైటాయించి స్కాలర్షిప్లు విడుదల చేయాలని హెూరెత్తున్న నినాదాలు ఇవ్వడం జరిగింది - అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మార్వో భగవాన్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది గత నెల రోజుల నుండి తెలంగాణ రాష్ట్రంలో దశలవారీగా స్కాలర్షిప్ విడుదల చేయాలని, ప్రవేట్ కళాశాలల యాజమాన్యాలు సైతం బందుకు పిలుపునిచ్చిన, ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారురాష్ట్రంలో మందుబాబులకు అబ్కారీ శాఖకు మంత్రి వుంటాడు కానీ విద్యార్థులకు విద్యాశాఖకు మంత్రి లేకపోవడం అనేది విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర అని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు గుండ్ల రాకేష్,పట్టణ నాయకులు రంజిత్,పుచ్చకాయలు చరణ్, బొండు, వినయ్,గణేష్,మహేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్నవడ్ల కొనుగోలు పై రైతన్నల అభిప్రాయ సేకరణ

### -మండల వ్యవసాయ అధికారి

వెంకటాపూర్(రామప్ప) మేజర్ న్యూస్ సూర్య: రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ 2024 సంబంధించిన వరిలో సన్న వడ్ల కొనుగోలుపై రైతు అభిప్రాయ సేకరణ కొరకు ములుగు జిల్లా, వెంకటాపూర్, మండలాల పరిధిలోని రైతులకు సన్న రకాలకు ఇచ్చే రూ.500/ క్వింటాకు ఇచ్చే బోనస్ కు సంబందించిన సమావేశం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని వెంకటాపూర్ మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.రైతు సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ధాన్యం సన్న రకాల కొనుగోలుపై సలహాలు సూచనలు ఇవ్వాలని రైతులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని వారన్నారు.

# ఏజెన్సీలో మంత్రి పర్యటన







### ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం
### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

కొత్తగూడ అక్టోబర్ 25 (మేజర్ న్యూస్ (సూర్య) ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రిగ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం నాడు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా,మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)లెనిన్ వత్సల్ టోప్పో,జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఏ మధుసూదన్ రాజు, లతో కలిసి జడ్పీ హై స్కూల్ పొగుళ్ళపల్లీ,ఏకలవ్య పోగుల్లపల్లి, జడ్పి ఉన్నత పాఠశాల ఏదళ్లపల్లి పాఠశాలల్లో మౌరిటేక్ వారి సౌజన్యంతో అందచేయబడిన కంప్యూటర్లను ఆయా పాఠశాలల్లో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం లో సీతక్క మాట్లాడుతూ అత్యున్నత ప్రమాణాలతో విద్యాబోధనలు అందించుటకు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు, అనంతరం దుర్గారా%శీ% రోడ్డు పౌండేషన్ ఫౌండేషన్, రామన్నగూడెం రోడ్డు ఫౌండేషన్ , ముష్మి రోడ్డు ఫౌండేషన్, వేసి పనులను ప్రారంభించారు. అదే విధంగా 15 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

ప్రజలకు క్షేత్రస్థాయిలో విద్యా, వైద్యం , శానిటేషన్ త్రాగునీరు విద్యుత్ సౌకర్యం, అంతర్గత రోడ్ల మరమ్మత్తులు, బ్రిడ్జిలు నిర్మాణం పనులు వెంటనే చేయాలని కోరారు ,

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యకాధికారి సురేష్, భారీ నీటిపారుదల శాఖ డీఈ చెన్న కేశవ రెడ్డి, తహశీల్దార్ రమాదేవి,ఎంపిడిఓ రవీంద్ర ప్రసాద్,మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ,వ్యవసాయ శాఖ అధికారి ఉదయ్ కుమార్,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ఆర్ సి ఓ హరిసింగ్ ఠాకూర్,ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ అజయ్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటా ఎవరు అధైర్య పడొద్దు



### టిఆర్ఎస్ అర్ధరహిత ఆరోపణలతో కాంగ్రెస్ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 25, మేజర్ న్యూస్(సూర్య) :మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి బీదవానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరాలనే ఉద్దేశంతో చేపట్టిన ఇందిరమ్మ కమిటీలు కావచ్చు ఇతర పథకాలు కావచ్చు అవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను కమిటీలో తీసుకోవడం జరుగుతుంది ఆయా గ్రామాలలో మండల లో పట్టణాలలో సంబంధించిన నాయకుల పర్యవేక్షణలో ఈ యొక్క కమిటీలు అన్నది చేయడం జరుగుతుంది. కానీ ప్రతిపక్ష నేతలు కావాలనే కార్యకర్తలు రెచ్చగొట్టి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా వారిలో కోపాన్ని ఉసిగొలిపి మాట్లాడిస్తున్నారు దయచేసి ప్రతిపక్ష నాయకులు చెప్పే మాటలు మీరు ఎవరు కూడా వినొద్దు ఎవరికీ అన్యాయం జరగదు ప్రతి ఒక్క కార్యకర్త న్యాయం చేసే విధంగా నేను తీసుకుంటానని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. అదే కాకుండా గత ప్రభుత్వాలు చేసిన తప్పులు మనం చేయొద్దు మనం స్పష్టంగా చూసాం, దళిత బంధు పేరుతో సంబంధించినటువంటి గ్రామ సర్పంచి కావచ్చు, ఎంపిటిసి కావచ్చు మండల స్థాయి నాయకులు వారి పక్కనున్న వారికే ఆ పథకాలు ఇవ్వడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా చేయదు పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులని గుర్తించి వారికి పథకాలు అందే విధంగా చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ద్యేయమని మాట్లాడడం జరిగిందిమహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన జరిగినా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న వారు 14వ వార్డు కౌన్సిలర్ పోతురాజు మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోత్ వెంకట్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్, నిమ్మల శ్రీను తదితరులు పాల్గొన్నారు



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### మారుమూల ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కృషి-

### అర్హులైన నిరుపేద లందరికీ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి సీతక్క

వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మారుమూల ప్రాంతాల అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ వద్ద రామాలయం చుట్టూ 5 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నిర్మించిన కాంపౌండ్ గోడ ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలసి ప్రారంభోత్సవం చేశారు.అనంతరం మాడల్ స్కూల్ ను సందర్శించారు .పాఠశాలలో విద్యార్థులకు కుర్చీలు, టేబుల్స్, ఫర్నిచర్ సరిపడలేవని, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి గ్రౌండ్ లెవెలింగ్, కాంపౌండ్ వాల్ లేదని ప్రిన్సిపాల్





మంత్రి కి వివరించగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యంచేసి విద్యార్థుల జీవితాలతో ఆడు కున్నారని, మా ప్రభుత్వం విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తుం దని ప్రైవేట్ రంగానికి దిటుగా పాఠశాలలను తీర్చుదిద్దుతున్నామని అన్నారు. ఉపాధ్యాయులు ఓపికగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని సూచించారు.అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం పేదవాడి గురించి కనీస ఆలోచన చేయలేదని విమర్శించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందుల ఎదురైనా అభివృద్ధి సంక్షేమాన్ని అడ్డుకో వాలని ప్రయత్నించినా ఏదీ ఆగదని పేదవాడి కన్నీరు తుడవడమే ఈ ప్రభుత్వ లక్ష్య మన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డి ఈ, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య

### రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటిలకు ఎంపికైన విద్యార్థులకు సన్మానం



గణపురం అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన కళా ఉత్సవం –2024 పోటీలలో గణపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు జగదీశ్వర్ డ్రాయింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కాగా, మరో విద్యార్థి షారూఖ్ ఎస్ జీ ఎఫ్ అండర్17 వాలీబాల్ విభాగంలో ఉమ్మడి జిల్లాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘనంగా సన్మానించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ చూపి మన పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు సాధించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు కోసరి సరిత, డ్రాయింగ్ (పీటీఐ) తంగెళ్లపెల్లి వెంకటేశ్వర్లును శాలువాలతో సన్మానించి, అభినందించారు. అనంతరం విద్యార్థుల ప్రయాణ ఖర్చులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపి విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా, హెచ్ఎంలు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి, ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శకీరా బేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, సత్యనారాయణ, సదానందం తదితరులు ఉన్నారు.

# మతోన్మాద బిజెపి విధానాలను తిప్పి కొట్టాలి



### 3వ మండల సిపిఎం మహా సభలో

### పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు

గణపురం అక్టోబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని దేశాభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు శుక్రవారం మూడవ మహాసభ చెల్పూర్ గ్రామంలో సిపిఎం పార్టీ మహాసభలను నిర్వహించారు.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సంగం ప్రీతి జెండా ఆవిష్కరణ చేశారు.సిపిఎం పార్టీ మండల మూడవ మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి బందు. సాయిలు హాజరై మాట్లాడుతూ బిజెపి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజా ప్రయోజనాలకు దేశ అభివృద్ధికి తీరని నష్టం చేస్తుందనీ తెలిపారు, బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు ఆదివాసులు కార్మికులు పేద ప్రజలపై అమానుషమైన దాడులు దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రజలలో ప్రేరేపిస్తుందని అటువంటి బిజెపి విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు,మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఒకే దేశం ఒకే ఎన్నిక పెట్టడం ద్వారా ప్రజలకు నష్టం, ధరలను తగ్గించే స్థితిలో కేంద్ర ప్రభుత్వం లేదన్నారు. నియంత్రణ శక్తి కేంద్ర ప్రభుత్వం కాడ లేదు, రోజురోజుకు దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద దాడులు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం ఇంకా ప్రోత్సహించటం వలన అశాంతి దేశంలో పెరుగుతుందన్నారుఅదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉదృతం చేస్తామని వారు హెచ్చరించారు,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్ పార్టీ మహాసభలను ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పార్టీ మండల కార్యదర్శి చెన్నూరి రమేష్ ,పార్టీ మండల నాయకులు ఆకుల రవి ,బ్రహ్మాచారి,రమా,పి శ్రీదేవి ,అనూష, సుశీల, అడప విజయ,ఎం సదయ్య, ప్రతినిధులు పరిశీలకులు తదితరులు మహాసభల్లో పాల్గొన్నారు.